RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక

ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :269 ఆదివారం , జనవరి 25, 2025, పేజీలు -20 వెల :5/-

# అందరి బాగోతాలను బయటపెడతాం



## త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్

- ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్లల్లో అక్రమాల గుర్తింపు
- ధరణి పోర్టల్ లొసుగుల వల్లే రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు
- జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసు కొని ప్రభుత్వ భూముల ను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే 2

# యధాతథంగా టీహబ్ కార్యాలయం


**ప్రభుత్వ కార్యాలయాల మార్చవద్దన్న సిఎం**

**అమెరికా నుంచి సిఎస్‌కు రేవంత్ ఆదేశాలు**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని 2

# మేడారం జాతరకు తరలుతున్న జనం



ములుగు జిల్లా మేడారం జాతరకు ప్రజలు తరలి వెళు తున్నారు. గద్దెలను దర్శించుకుని, అమ్మవారికి బంగారం సమర్పించుకోవడం ఆనవాయితీ. గిరిజన జాతర అయినప్పటికీ కులమతాలకు అతీతంగా అంతా ఇక్కడి 2లో

# టెండర్లు రద్దు చేయడమంటే.. అవినీతి జరిగినట్లే



- అసలు విషయాలు భట్టి ఎందుకు దాస్తున్నారు
- సిఎం రేవంత్ బావమరిది విషయంలోనూ దాపరికాలు
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు.నైనీ వ్యవహారంలో మంత్రి భట్టి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని -మిగతా2లో

# సింగరేణి పై దుష్ప్రచారం కట్టుకథలు

- సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే
- ఎవరి ప్రయోజనం కోసం..ఎవరు చేస్తున్నారు
- ఒకరు కథనం..మరోకరు లేఖ...ఇంకొకరు విచారణ
- వీరికి ఉన్న సబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి
- సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం
- అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, -మిగతా2లో

# మేడారం దర్శించిన మంత్రి పొన్నం

## నిలువెత్తు బంగారం సమర్పణ



2

మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సమ్మక్క-సారలమ్మ గద్దెలను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం దర్శించుకున్నారు.



# తెలంగాణ జాగృతి సింహ గర్జన

- స్థానిక ఎన్నికల బరిలో దిగేలా మాస్టర్ ప్లాన్
- ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు పై పోటీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాజకీయంగా బలపడడానికి అసవరమైన రీతిలో జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు అవసరమైన విధంగా పునాదులు వేయాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో నిలబడాలన్న దిశగా వ్యూహం వేస్తున్నట్లు తెలుస్తోంది. -మిగతా2లో

# నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

- తక్షణమే మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- భారీగా పొగ, మంటలు చెలరేగడంతో ట్రాఫిక్ జామ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : హైదరాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఫర్నిచర్ షోరూమ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఒక నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. భవనం కింద ఉన్న సెల్లార్‌లోని హోల్‌సేల్ మిగతా2లో

# చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !



**కెనడాను హెచ్చరించిన ట్రంప్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, మిగతా12

# కుటుంబ సభ్యుల ఫోన్లనే ట్యాప్ చేయించిన ఘనుడు కెటిఆర్

**కవిత విమర్శలకు సమాధానం చెప్పాలి: మంత్రి సీతక్క**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : సొంత చెల్లెనే మోసం చేసిన వ్యక్తి కేటీఆర్ అని మంత్రి సీతక్క విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు పోయి సిగ్గు లేకుండా మాట్లాడొద్దని



ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంటి అల్లుడు ఫోన్నే ట్యాపింగ్ చేశారని కేసీఆర్ బిడ్డా కవిత ఆరోపిస్తు ంది.. మిగతా2లో

# ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలేది లేదు



**కెసిఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా**

**సూత్రధారులను, పాత్రధారులను బయటకు లాగుతాం**

**మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టీకరణ**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :ఫోన్‌ట్యాపింగ్ కేసులో దోషులను కఠినంగా శిక్షపడేలా చూస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ వ్యవహారంలో ఎవ్వరినీ వదిలి పెట్టమని 2

# సొంత కుటుంబ సభ్యుల ఫోన్లూ ట్యాప్

**తండ్రి కెసిఆర్ ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు**

**కెటిఆర్‌పై విరుచుకు పడ్డ మంత్రి వివేక్**







# సింగరేణపై శ్వేతపత్రం విడుదల చేయాలి

12

**కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దరూ దోపిడీ దారులే**

**ఉమ్మడి ఎపిని మించి సింగరేణి గనుల దోపిడీ**

**మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్**

## యధాతథంగా టిహబ్ కార్యాలయం

–మొదటిపేజీ **తరువాయి:** ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు. టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.

## మేడారం జాతరకు తరలుతున్న జనం

–మొదటిపేజీ **తరువాయి:** సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన మేడారంలో జరిగే ఒక గిరిజన జాతర. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరవుతారని అంచనా. ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర ఈనెల 28–31 తేదీల మధ్య జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాంధవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారతదేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క–సారక్క . ఈ జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ తండోపతండాలుగా తరలి వస్తారు. కోడి పందేలు, జూదం, పేకాట, అస్లీల నత్యాలు హోరెత్తించే పందెం రాయుళ్లకు, బెట్టింగ్ బంగార్రాజులకు, అల్లా కల్చర్ కు భిన్నంగా తెలంగాణ సంస్కతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా జాతరలు జరుగుతున్నాయి. బోనాలు కావచ్చు, బతుకమ్మ కావచ్చు ఇదే ఓవలోకి వస్తాయి.

## నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

–మొదటిపేజీ **తరువాయి:**భవనం కింద ఉన్న సెల్లార్‌లోని హోల్‌సేల్ ఫర్నిచర్ షాపులో మొదట మంటలు ప్రారంభమయ్యాయి. లోపల ఫర్నిచర్ సామాగ్రి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా పై అంతస్తుల వరకు వ్యాపించాయి. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో జనం పరుగులు తీశారు. ప్రమాద సమయంలో భవనంలో ఇద్దరు నుండి నలుగురు పిల్లలు చిక్కుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. అయితే, అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానిక యువకులు సాహసించి భవనంలోకి వెళ్లి పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భవనంలోని మిగిలిన కుటుంబాలను , పక్కనే ఉన్న రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని నివాసితులను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. మంటలను అదుపు చేసేందుకు నాలుగు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, భవనం ఇరుకైన సందులో ఉండటం , చుట్టూ సెట్‌బ్యాక్స్ లేకపోవడంతో అగ్నిమాపక యంత్రాలు లోపలికి వెళ్లడానికి వీలు పడలేదు. దీంతో సిబ్బంది పక్కనే ఉన్న భవనాల గోడలపైకి ఎక్కి ప్రాణాలకు తెగించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్రధాన రహదారిపైనే ఈ ప్రమాదం జరగడంతో నాంపల్లి నుంచి అబిడ్స్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పరిస్థితిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే వాహనాల రాకపోకలను ఇతర మార్గాల్లోకి మళ్లించారు. గంటల తరబడి శ్రమించిన అనంతరం అగ్నిమాపక సిబ్బంది మంటలను ప్రాథమికంగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం భారీగానే ఉన్నప్పటికీ, ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగరంలోని ఇరుకైన ప్రాంతాల్లో అగ్నిమాపక నిబంధనలు పాటించకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## మేడారం దర్శించిన మంత్రి పొన్నం

–మొదటిపేజీ **తరువాయి:** మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సమ్మక్క–సారలమ్మ గద్దెలను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం దర్శించుకున్నారు. మంత్రి పొన్నం నేరుగా గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు దండం పెట్టుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. తాజాగా మేడారం జాతర పరిసరాలకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు విడుదలయ్యాయి.

## తెలంగాణ జాగృతి సింహ గర్జన

–మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణ జాగృతి నేతలు స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగనున్నారు. మున్సిపాలిటీలతోపాటు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లోనూ సింహం గుర్తుతో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నాయకత్వం నిర్ణయించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సంప్రదింపులు పూర్తి చేసిన తెలంగాణ జాగృతి నాయకత్వం.. ఆ పార్టీకి చెందిన సింహం గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశంపై ఏఐఎఫ్‌బీ పార్టీ, తెలంగాణ జాగృతి మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పటికే రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం పెంచారు. అయితే, పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా. ఈలోపు రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలతోపాటు జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనూ ఏఐఎఫ్‌బీ సింహం గుర్తుతో బరిలోకి దిగాలని జాగృతి నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ జాగృతి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె వల్ల ప్రధానంగా నష్టపోయేది బిఆర్ఎస్ పార్టీయే. ఇది కాంగ్రెస్‌కు లాభించగలదు. అలాగే బిజెపికి కొంత దెబ్బతినగలదని అంటున్నారు.

## కుటుంబ సభ్యుల ఫోన్లనే ట్యాప్ చేయించిన ఘనుడు కెటిఆర్

–మొదటిపేజీ **తరువాయి:** బీఆర్ఎస్ నేతలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం సీతక్క మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల గోసను అర్ధం చేసుకొని సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 24 గంటలోనే మహిళలకు ఫ్రీబస్ ఏర్పాటు చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం తప్పా బీఆర్ఎస్ నాయకులకు ఇంకో పని లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని చురకలంటించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. పదేండ్లలో బీఆర్ఎస్ రాష్టాన్ని అప్పుల పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు పదువులు శాశ్వతం కాదు.. పనులు శ్వాశతమన్నారు. మేడారంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమ్మక్క సారక్క తల్లులు చూసుకుంటారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

# అందరి బాగోతాలను బయటపెడతాం

–మొదటిపేజీ **తరువాయి:** ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాధమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు.ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎంత? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాధమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35వేల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాధమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదిలావుంటే ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు జారీ చేయగా ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్సులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటిలిజెన్స్ అదనపు డిజి విజయ్‌కుమార్ ,ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు డిఐజీ ఎమ్. సుభాషిని, సిఎమ్ఆర్‌వో మకరంద్, ఏసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్ , హోంశాఖ సలహాదారు పి. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిపై దుష్ప్రచారం...కట్టుకథలు

–మొదటిపేజీ **తరువాయి:** శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్న స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్ఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేదని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణ కు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు.. కొన్ని లేఖలు.. కొన్ని రివ్యూ లు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగుల.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా.. కట్టుకథల విషపు రాతలు.. తొలిపలుకు రాతలు.. తప్పుడు ప్రచారం.. రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు. రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన ఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి రాతలతో తెలంగాణకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ పైన నిందలు మోపే క్రమంలో ఈ రాష్ట్రానికి సింగరేణికి నష్టం చేస్తున్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. సింగరేణి నిర్ణయం మంత్రుల దగ్గరికి రాదు.. అటానమస్ సంస్థ ఇది. మంత్రి మండలి దగ్గరకు కూడా రాదు.. ఇంగితం ఉన్న.. విజ్ఞానం ఉన్న వారు ఇలా రాయరు అని తెలిపారు. పారదర్శకంగా ఉండాలి అనుకోవడమే కాదు.. పారదర్శకంగా ఉండాలి అని వెంటనే టెండర్ రద్దు చేయాలి అని చెప్పానని అన్నారు. హరీష్ లేఖ రాయడం.. కిషన్ రెడ్డి విచారణ చేపట్టడం.. మంచిది అయ్యిందన్నారు. కిషన్ రెడ్డి చర్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం.. అడ్డగోలుగా ప్రచారం చేసే వాళ్ల బతుకు బయట పడాలని అనుకున్నానని అన్నారు.గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచింది.. నిజం ఇలా ఉంటే.. భట్టి విక్రమార్క చేసినట్టుగా కథనాన్ని వండి వార్చారని మండిపడ్డారు.

# టెండర్లు రద్దు చేయడమంటే..అవినీతి జరిగినట్లే

–మొదటిపేజీ **తరువాయి:** సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు? ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలని అన్నారు. భట్టి గారూ. మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యంతోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్దమని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలేది లేదు

–మొదటిపేజీ **తరువాయి:** శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో దర్యాప్తు జరుగుతుందని స్పష్టం చేశారు. ఫోన్‌ట్యాపింగ్ లో పాత్రధారులెవరో, సూత్రధారులెవరో తెలియాల్సి ఉందన్న మంత్రి.. దీనిని దిగజారుడు తనమే అంటారని చెప్పుకొచ్చారు. ప్రజాధనంతో నడిచేది విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ అని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా? దర్యాప్తు జరిపించవద్దా.? అని ప్రశ్నించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామని మంత్రి జూపల్లి తెలిపారు. ఫోన్.. ట్యాపింగ్ అవుతుందని వి.ప్రకాశ్ అనే వ్యక్తి ఆరోజే చెప్పారని ప్రస్తావించారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కూడా ఫోన్‌ట్యాపింగ్ అయిందని గతంలో మాట్లాడారని గుర్తుచేశారు. ఐఏఎస్ అధికారులు ఆకునూరి మురళి సైతం ఈ అంశం గురించి మాట్లాడారని చెప్పుకొచ్చారు. మాజీ గవర్నర్ తమిళసై ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని చెప్పారని ప్రస్తావించారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరి కొందరి ఫోన్లు ట్యాపింగ్ అయ్యుండొచ్చని ఒప్పుకున్నారని జూపల్లి అన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పాటు చేసుకున్నది ప్రజల సమస్యలు పరిష్కారం కోసమేనని స్పష్టం చేశారు. కెటీఆర్‌కు 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని.. నేరస్థులుగా పరిగణించలేదని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సాక్షిగా సమాచారం కోసమే పోలీసులు కేటీఆర్‌ను విచారణకు పిలిచారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో పాటు కీలక పాత్ర పోషించిన కోదండరామ్‌నూ గతంలో అక్రమంగా అరెస్ట్ చేశారని వెల్లడించారు. చట్టం ప్రకారం నోటీసులిచ్చి పోలీసులు విచారిస్తారని చెప్పారు. ఃూఎః చీఫ్ ప్రభాకర్ రావు.. అమెరికాకు ఎందుకు వెళ్లిపోయారని నిలదీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇండియాకు వచ్చారని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు రావడానికి చాలా కారణాలున్నాయని చెప్పారు. పార్టీలకు అతీతంగా అందరూ విచారణకు వచ్చారని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

## సొంత కుటుంబ సభ్యుల ఫోన్లూ ట్యాప్

–మొదటిపేజీ **తరువాయి:** చెన్నూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. సుమారు కోటి 25 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన.. కేటీఆర్,కేసీఆర్ రిటైర్డ్ పోలీస్ అధికారులతో ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ కుంభకోణాల్లో కోట్ల రూపాయల దండుకొని పేద ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎనికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. చెన్నూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు వివేక్. సుమారు 500 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ పనులు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోల్ బ్లాక్ టెండర్ లలో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. వారు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు. టెండర్ ప్రక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందన్నారు. కావాలనే కేటీఆర్, హరీశ్ రావులు ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి వివేక్ మండిపడ్డారు. కొత్త మైన్స్ వస్తేనే సింగరేణికి మనుగడ ఉంటుంది.. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. త్వరలో రామకృష్ణ పూర్ లో కొత్త మైన్ రాబోతుందని ఆ ప్రాంతానికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

# తెలంగాణ అస్థిత్వంపై దాడి సహించం

-టియుడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ
-మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
-ఆంధ్రా రాజకీయ పెత్తనానికి తలుపులు మూసేస్తాం
-చంద్రబాబు -- పవన్?లకు తెలంగాణలో పని ఏంటి?
-జర్నలిస్టులు మరోసారి ఉద్యమానికి సిద్ధం కావాలి:
-తెలంగాణ స్వభావం కోల్పోతే ఉనికికే ముప్పు
-తెలంగాణ వనరుల దోపిడీని అడ్డుకోవాలి

కుత్బుల్లాపూర్, జనవరి 24:

అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను మళ్లీ వెనక్కి నెట్టే కుట్రలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ స్పష్టం చేశారు. తెలంగాణ అస్థిత్వం, సంస్కృతి, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి జర్నలిస్టులంతా ఐక్యంగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పరిధిలోని టిలిప్స్ హోటల్?లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ మనదని, తెలంగాణ మనదని స్పష్టం చేసిన అల్లం నారాయణ, "ఇక్కడ మళ్లీ ఆంధ్రా రాజకీయ నాయకుల పెత్తనం సాగదని, తెలంగాణపై ఆధిపత్యం చెలాయించే ప్రయత్నాలను జర్నలిస్టులే ముందుండి తిప్పికొట్టాలి" అని హెచ్చరించారు. ఆంధ్రా పార్టీలకు తెలంగాణలో పనేంటి? చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులకు తెలంగాణలో ఏం పని ఉందని ప్రశ్నించిన ఆయన, "మనకు మనదైన సంస్కృతి



ఉందా మనకు మనదైన సినీ ప్రపంచం ఉందా మళ్లీ వచ్చి మా మీద రుద్దడం ఏంటి?" అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, ఇక్కడి వనరులు, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇతరుల ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మీ బతుకు మీరు బతకండి మా బతుకులు మేము బతుకుతాం మీ కవులు, కళాకారులు మీకున్నారు. మా కవులు, కళాకారులు మాకున్నారు అని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాటి తెలంగాణ జాయింట్ ఫోర్స్ టీయూడబ్ల్యూజే ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వనరుల దోపిడీపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, "తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే మన ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రాజకీయ పార్టీలన్నీ విడివిడిగా ఉన్నప్పటికీ, తెలంగాణ కోసం అందరినీ ఏకం చేసిన ఘనత ఉద్యమానిదేనని గుర్తు చేశారు. "తెలంగాణ వనరులను దోచుకున్న వారిని హీరోలుగా కీర్తించడం, ఎన్టీఆర్ వంటి వారిని ఇక్కడ



మహిమాపరచడం భవిష్యత్తులో తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తుంది. దీనిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి" అని స్పష్టం చేశారు. తెలంగాణ చైతన్యాన్ని రగిలిస్తూ, మన కలలను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి జర్నలిస్టులు ముందుండి పోరాడాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణకుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, ఐజేయూ కమిటీ సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, మెద్చల్ ఇన్‌చార్జి బొమ్మ అమరేందర్, జిల్లా అధ్యక్షులు కోలా వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మాంకాల, సీనియర్ జర్నలిస్టులు ముక్కెర్ల లాలయ్య, లింగస్వామి, రామకృష్ణారెడ్డి, సురేందర్, కుత్బుల్లాపూర్ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, కళ్యాణ్, శోభన్, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో-కన్వీనర్ ఉదయ్ కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నోపా సేవలు సమాజానికి ఆదర్శం

-నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి విశేష కృషి : డా. బి. జగదీష్ బాబు

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 24( తెలంగాణ పత్రిక)

హనుమకొండలోని జయకృష్ణ నర్సింగ్ హోమ్ సెమినార్ హాల్‌లో నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (నోపా) ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ మానసిక వైద్యులు డా. బి. జగదీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోపా సంస్థ సుదీర్ఘకాలంగా నాయి బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తోందని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో విద్యాభివృద్ధి, ఆత్మగౌరవం, స్వావలంబన పెంపొందించడమే లక్ష్యంగా నోపా చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా



నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో మేధావుల వేదిక ఏర్పాటు చేసి సమాజ సమస్యలకు పరిష్కార దిశగా కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఎక్సైజ్ సిఐ పంబి తాతాజీ మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న వారు సమాజ అభ్యున్నతికి తమ వంతు బాధ్యతగా సేవలందించాలని పిలుపునిచ్చారు. నోపా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. దేవాదాయ శాఖ అధికారి మడిపల్లి సునీత మాట్లాడుతూ నాయి



బ్రాహ్మణ సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన క్యాలెండర్‌ను గత 15 ఏళ్లుగా నిరంతరంగా ముద్రించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సదయ్య, రిటైర్డ్ డిటి చంద్రశేఖర్, రిటైర్డ్ వార్డెన్ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఫిట్టర్ చిక్కుల వెంకటయ్య, ఉద్యమకారుడు బిక్షపతి, నోపా బాధ్యులు ఉల్లెందుల వెంకటేశ్వర్లు, జంపాల యాకయ్య, నాగవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధే భవితకు భరోసా

-గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సీనియర్ డేటా సైంటిస్ట్ ప్రవీణ్ కుమార్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 24 తెలంగాణ పత్రిక

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధస్సు, డేటా సైన్సులో నైపుణ్యాభివృద్ధి సాధించాలని, అప్పుడు ఉద్యోగాలే మనను వెతుక్కుంటూ వస్తాయని అమ్జెన్ ఇండియా సీనియర్ డేటా సైంటిస్ట్, ఏఐ లీడ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో 'నేర్చుకోవడానికి, నిర్మించడానికి, వినియోగించడానికి అవసరమైన కృత్రిమ మేధస్సు ప్రాథమికాంశాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డేటా సైన్స్, అనలిటిక్స్, కృత్రిమ మేధస్సులో దాదాపు 14 ఏళ్లకు పైగా ఆయనకున్న పరిశ్రమ అనుభవాన్ని ఉపయోగించి, ప్రవీణ్ కుమార్ వాస్తవ ప్రపంచంలో



కృత్రిమ మేధస్సు పరిష్కారాలను నేర్చుకోవడం, నిర్మించడం, వినియోగించుకోవడంపై ఆచరణాత్మక విధానాలతో కూడిన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. పరిశ్రమ అంచనాలు, ఆరోగ్య సంరక్షణ, కేంద్రీకృత కృత్రిమ మేధస్సు వినియోగం, జనరేటివ్ ఏఐలో ఉద్భవిస్తున్న ధోరణులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది విద్యార్థులకు ఆ రంగంలో ప్రస్తుత, భవిష్యత్తు అవకాశాలపై స్పష్టమైన దృక్పథాన్ని ఏర్పరచింది. ఈ కార్యక్రమంలో గీతం,




ఇతర కళాశాలల ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా హాజరయ్యారు. పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో గీతం నిబద్ధతను వారు ప్రోత్సహించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని గణిత, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేశారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోసా

తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం జనవరి 24

వంగూరు మండల కేంద్రంలో ఇటీవల విద్యుదాఘాతంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు బండపల్లి బాలస్వామి కుటుంబ సభ్యులు ఇంట్లో నివాసముంటున్నారు, ప్రమాదవశాత్తు ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో బాలస్వామి చిన్ననాటి మిత్రులు కుటుంబానికి తోడుగా మేమున్నామంటూ ముందుకు వచ్చి బాలస్వామి కుటుంబ సభ్యులకు 52,500 రూపాయలను అందజేశారు. 1986-87 పదవ తరగతి బ్యాచ్ సభ్యులు మిత్రుడు మృతి చెందిన కుటుంబ సభ్యులకు మాత్రం అండగా నిలిచారు, చిన్ననాటి మిత్రులు, మిత్రుని కుటుంబానికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరు గ్రామ సర్పంచ్ పురుగుల యాదయ్య,మాజీ సర్పంచ్ గణేష్



రావు ,మిత్రులు శివరాములు, శ్రీనివాసులు ,ఉల్లంపల్లి చంద్రమౌళి ,గోవర్ధనగిరి ,మొహమ్మద్, వజ్రాలింగం, ఓట్ల లక్ష్మయ్య, ఉమారాణి ,అశోక్ ,రాధా, శంకర్ ,ప్రసాద్ ,చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# న్యాయవాదిపై దాడి పట్ల ఖండన

-తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి

-ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ యెర్రా కామేష్

కొత్తగూడెం లీగల్: జనవరి 24( తెలంగాణ పత్రిక)



సిద్దిపేటలో నిన్న న్యాయవాది అశోక్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు, తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణచట్టం లేకపోవడం మూలంగా న్యాయవాదులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంకా ఎంతమంది న్యాయవాదులపై దాడులు జరిగిన తర్వాత న్యాయవాదుల రక్షణ చట్టాన్ని చేస్తారని ప్రశ్నించారు??.రాష్ట్ర వ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం జరుగుతున్న కీలక సమయంలో న్యాయవాదిపై కోర్టులో దాడి జరగడం హేయమన్నారు.న్యాయవాదిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు.న్యాయవాదుల రక్షణ విషయంలో తెలంగాణ బార్ ఫెడరేషన్ వారు రేపటి నుండి చేపట్టనున్న నిరహార దీక్షలకు మద్దతు ఇస్తున్నామని, ఈదీక్షలు న్యాయవాదుల రక్షణ చట్టం అమలు అయ్యేవరకు కొనసాగించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు అంబటి రమేష్, ఎర్రపాటి కృష్ణ, ఎన్.నరసింహ చారి, వడ్లకొండ హరిప్రసాద్, గంగిరెడ్డి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యూజె హెచ్-143 నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 24:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజె--హెచ్-143) నూతన కమిటీ ఎన్నిక పూర్తికావడంతో శుక్రవారం సూరారం లోని తులిప్స్ హోటల్?లో నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సింగిరెడ్డి కృష్ణారెడ్డి (గౌరవ అధ్యక్షులు), ఎం. సుగ్రీవుడు (అధ్యక్షులు), మాధవ రెడ్డి (ప్రధాన కార్యదర్శి), ఎర్రోళ్ల బాబు (కోశాధికారి) తో పాటు కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టియుడబ్ల్యూజె భవిష్యత్ కార్యాచరణ మరింత బలంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (హెచ్-143) రాష్ట్ర, జిల్లా నాయకులు, స్థానిక జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు,బలపరిచే వ్యక్తులు పన్నులు పూర్తిగా చెల్లించాలి

-కమిషనర్ మహమ్మద్ అయాజ్.



జమ్మికుంట రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పన్నులు పూర్తిగా చెల్లించాలని, అభ్యర్థిని బలపరిచే వ్యక్తులు సైతం పన్నులు పూర్తిగా చెల్లించి ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు, బలపరిచే వ్యక్తులు ఇంటి పన్నులు, నల్ల పన్నులు, బలపరిచే వ్యక్తులకు సంబంధించిన షాపు ఉంటే ఆ షాపుకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ పూర్తి చెల్లించి నామినేషన్ వేయాలని, లేని పక్షంలో నామినేషన్ తిరస్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## తుమ్మేటి బాల్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**



తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం జనవరి 24

కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని మాడుగుల మండలం ఆర్కపల్లి గ్రామంలో నర్సంపల్లి వాస్తవ్యులు డాక్టర్ తుమ్మేటి బాల్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో శంకర నేత్రాలయ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుబ్బిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సొంత గ్రామానికి ఎంతో కొంత మేలు చేయాలని ఆలోచనతో అమెరికాలో ఉన్న డాక్టర్ తుమ్మేటి బాల్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో కంటి శుక్లాల శస్త్ర చికిత్స చేస్తున్నట్లు తెలిపారు, తేదీ 24 జనవరి నుండి జనవరి 30 వరకు కంటి వైద్య శిబిరం కొనసాగుతుందని తుమ్మేటి బాల్ రెడ్డి తెలిపారు,కార్యక్రమంలో డాక్టర్ తుమ్మేటి బాల్ రెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు మాడుగుల తహసీల్దార్ వినయ్ సాగర్, ఎస్ఐ నాగరాజు,ఎంఈఓ సర్దార్ నాయక్ మరియు ఆర్కేపల్లి సర్పంచ్ భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, ఆర్కేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్యాణ దర్శనంతో ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం

**-బిఆర్ఎస్ఎల్పి విప్ ఎమ్మెల్యే వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 24:



జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట కొండపై గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న 55వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిమాన్విత శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూరాలని ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీ సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, బాబు గౌడ్, బండ మహేందర్, బ్రహ్మానంద చారి, మల్లేష్ గౌడ్, మెట్ల శ్రీను, ప్రభాకర్, వెంకటేష్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను, నాగరాజు, జయకృష్ణ, మనోజ్, బిఎస్ఆర్ నాని, సాజిద్, గిరి, హనుమంత్, రాము, చంద్రశేఖర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి పోటీలు 27న ప్రారంభం

**-18సంవత్సరాలునిండి,రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు ఆహ్వానం**

**-వీణవంక ఎంపీడీవో శ్రీధర్..**

వీణవంక ప్రతినిధి,జనవరి 24 ( తెలంగాణ పత్రిక).



సి.ఎం. కప్ ఆటల పోటీల్లో భాగంగా జనవరి 27న వీణవంక, చల్లూరు క్లస్టర్ స్థాయిలో కబడ్డీ ,కోకో, వాలీబాల్ ఆటల పోటీలు క్లస్టర్ల వారీగాస్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ వీణవంక, జడ్పిహెచ్ఎస్ చల్లూరు లలోజరుగుతాయి .అలాగే ఇందులో సెలెక్ట్ అయిన వారిని మండల స్థాయి ఆటల పోటీలకు జనవరి 28 రోజు మండల స్థాయి సీఎం కప్పు ఆటల పోటీలు జరుగుతాయి. వీటిలో క్రీడాకారులు విధిగా ఎవరైతే సీఎం కప్ లో రిజిస్ట్రేషన్ అయిన క్రీడాకారులకు మాత్రమే అర్హత ఉంటుంది . కబడ్డీ లో ఓపెన్ మిగతా వాటికి 18 ఏళ్ల లోపు బాలబాలికలకు ఇందులో ప్రవేశం ఉంటుంది. మరిన్ని వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ పోతన శ్రీనివాస్ ఫోన్ నెంబర్ 9346120205 లో సంప్రదించగలరు. అలానే ఈ ఆటల పోటీలకు నిర్వాహకులుగా మండల ఎంపీడీవో శ్రీధర్ అలాగే కో కన్వీనర్ గా ఎంఈఓ శోభారాణి ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి ఇందులో నిర్వాహకులుగా ఉంటారని, ఎంపీడివో శ్రీధర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## మేయర్ గా అవినీతికి పాల్పడలేదని హనుమంతుని పాదాల వద్ద ప్రమాణం చేయడానికి నువ్వు సిద్ధమా

**-ప్రజా సేవ చేయాలని వచ్చిన వెలిచాల రాజేందర్ రావు పై అభ్యంతరంగా వ్యాఖ్యలు చేయడం తగదు**

**- 42వ డివిజన్ కాంగ్రెస్ నేత డాక్టర్ రాజన్న**

కరీంనగర్ టౌన్,జనవరి24(తెలంగాణ పత్రిక)

42వ డివిజన్ కాంగ్రెస్ నేత డాక్టర్ రాజన్న నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం లో మాజీ మేయర్ సునీల్ రావు గతంలో తనపై మోపిన ఆరోపణలను ఖండిస్తూ డాక్టర్ రాజన్న తీవ్రస్థాయిలో మండి పడ్డారు. మాజీ మేయర్ గా సునీల్ రావు ఎంత అవినీతికి పాల్పడ్డారో నగర ప్రజలందరికీ తెలుసని, రాజకీయాలలో విమర్శలు ఆరోపణలు చేసే విషయంలో ఒక పద్ధతి ఉంటుందని దానికి భిన్నంగా కుక్కలు పందులు అంటూ అసభ్యకరంగా అభ్యంతరకరంగా వ్యాఖ్యలు చేస్తూ ఆరోపణలు చేయడం సునీల్ రావు కి తగదని, ప్రజా సేవ చేయాలని వచ్చిన వెలిచాల రాజేందర్ రావు కాంట్రాక్టర్ గా దోచుకున్నారని, దున్నపోతు అని మనిషిని పోల్చుతూ ఆరోపణలు చేయడం, అవినీతి అనకొండ రీతిగా అవినీతికి పాల్పడ్డారంటూ వ్యాఖ్యలు చేయడం, నేను నా ఉద్యోగంలో భాగంగా గొర్రెలు అమ్ముకున్నానని అనుచిత వ్యాఖ్యలు చేసినారు, సునీల్ రావు చదువుకొని ఉంటే ఈ వ్యాఖ్యలు చేసే వారు కాదని కొంత విజ్ఞతతో మాట్లాడాలని, నేను అవినీతికి పాల్పడి ఉంటే ఎప్పుడో జైలుకు వెళ్లే వాడినని, సరెండర్ కు సస్పెన్షన్కు తేడా తెలియని సునీల్ రావు ఐదు సంవత్సరాలు మేయర్ గా ఎలా ఉన్నారు అర్థం కావడంలేదని, సిమెన్ (వీర్యం) ఎలా తయారు చేస్తారు, ఎలా సప్లై చేస్తారు అనే విషయంలో కేవలం డాక్టర్లకు మాత్రమే అవగాహన ఉంటుందని తెలుసుకోవాలి, వ్యవహారం అంతా ఢిల్లీ ఎన్డిటిపి ఆధ్వర్యంలో నడుస్తుంది, దీనిపై అవగాహన లేకుండా అధ్వానంగా మాట్లాడవద్దని, నువ్వు గతంలో కాంగ్రెస్లో పనిచేసినప్పుడు జగపతిరావు దగ్గర ఎమ్మెస్సార్ దగ్గర పొన్నం ప్రభాకర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి మేయర్ అయినావు మేయర్ పదవి ముగిసిన తర్వాత వినోద్ కుమార్ ను మోసం చేసి మళ్లీ నీ రాజకీయ స్వలాభం కోసం బిజెపిలో చేరినావు, ఇప్పుడు బండి సంజయ్ ని ఏమి చేయాలనుకుంటున్నావు, బండి సంజయ్ సునీల్ రావు విషయంలో జాగ్రత్తగా ఉండాలి, నాపై వచ్చిన ఆరోపణలను తిప్పి కొట్టడానికి నేను సిద్ధంగా ఉన్నాను, నేను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తెలిపారు కలెక్టరేట్ హెలిపాడ్ వద్ద ఉన్న హనుమాన్ గుడి వద్ద తడి బట్టలతో వచ్చి ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను నువ్వు మేయర్ గా ఇలాంటి అవినీతికి పాల్పడలేదని ప్రజల సొమ్ము దోచుకోలేదని నిరూపించదల్చుకుంటే నువ్వు కూడా తడి బట్టలతో వచ్చి హనుమాన్ గుడి వద్ద దేవుని పాదాలపై ప్రమాణం చేయాలి అని డిమాండ్ చేస్తున్నాను.

రాజకీయంగా ఎదిగింది నువ్వైతే కష్టార్జితంతో ఉద్యోగం చేసి ఎదిగింది నేను నేను ఎలాంటి వ్యక్తినో ఎవరి వద్ద శిష్యరికం చేశారో మీకు తెలుసు మీ పని మీరు చేసుకుంటే బాగుంటుంది ఎప్పుడైనా మంచితనమే గెలుస్తుంది తప్ప అవినీతి కాదు, నీ గడీలోకి రానివ్వకుండా అందరిని బెదిరించావు నువ్వు ఒక మేరి స్థానంలో ఉన్నావు కనుక నీతో పనులు




అవుతాయని వచ్చిన వారిని బలహీన వర్గాలకు చెందిన వారిపై ఇంటి లోపల దొరలాగా ఉంటూ బయటికి వచ్చిన మీకోసం నేను ఏదైనా చేస్తాను ఎంతైనా చేస్తాను అంటూ రాజకీయ డ్రామా చేస్తావు. నన్ను ఏమాత్రం ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే ఆర్టిఐ ద్వారా నా దగ్గర ఉన్న ఆయుధాలలో ఒక ఆయుధాన్ని ప్రయోగించినా నేను లోక్సత్తా ఎం శ్రీనివాసు శిష్యుని ఎవరికి భయపడరు అది మీకు తెలుసు నేను కేవలం చావుకు తప్ప నీ పిల్ల బెదిరింపులకు భయపడేది లేదు అని హెచ్చరిస్తున్నాను. కలెక్టర్, మంత్రి నన్ను మళ్లీ పెద్ద పెళ్లికి ఎందుకు పోస్టింగ్ ఇచ్చారు తెలుసుకోవాలని వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తే ప్రతి ఆరోపణలు చేయవలసి వస్తుందని తెలుసుకోవాలని, నన్ను ఆదరించే విషయం డివిజన్ ప్రజలు చూసుకుంటారని ఇక నుండి మీ అవినీతి చిట్టా బయట పెట్టడానికి నా దగ్గర ఆధారాలు చాలా ఉన్నాయని సమయం సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా అవి బయట పెడతానని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లయాక్, మహమ్మద్ చాంద్, తదితరులు పాల్గొన్నారు

## అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార రథంలో దూసుకుపోతున్న తిరణాతి సంజయ్

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 24, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల పోరు రోజురోజుకు హోరాహోరిన ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో 19వ వార్డులో సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ మూడు పార్టీల ఐక్య అభ్యర్థిగా నిలిచిన తిరణాతి సంజయ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈరోజు 19వ వార్డులో ప్రచారాన్ని ప్రారంభించిన సంజయ్‌కు ప్రజల నుంచి అనూహ్యమైన, ఉత్సాహభరిత స్పందన లభించింది. ప్రచార రథంతో వార్డు వీధుల వెంట ముందుకు సాగిన సంజయ్?కు స్థానికులు స్వాగతం పలుకుతూ మద్దతు ప్రకటించారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, అందుబాటులో ఉండే నాయకుడిగా



సంజయ్ మంచి గుర్తింపు పొందారు. తండ్రికి తగ్గ తనయుడిగా సంజయ్ రాజకీయాల్లో ముందుకు సాగాలని పలువురు ప్రజలు ఆశీర్వదించారు. రానున్న రోజుల్లో రాజకీయ రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ ప్రజలు తమ మద్దతును స్పష్టంగా తెలియజేశారు. ఈ ప్రచార



కార్యక్రమంలో తిరణాతి సంజయ్, షేక్ సలీం, దేవరకొండ విజయ్, మున్నా శివశంకర్, అబ్బాస్, చెన్నారావు, అంజిబాబుతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## మామిడాలపల్లిలో మహ అన్నదానానికి పోటెత్తిన వెంకటేశ్వర స్వామి భక్తులు

వీణవంక ప్రతినిధి, జనవరి 24 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని మామిడాల పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 14వ వార్షికోత్సవ ఉత్సవాలు వారం రోజులుగా కన్నుల పండుగగా జరిగాయి. చివరి రోజున శనివారం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, భక్తులు భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి నైవేద్యాన్ని, గోవింద నామాలస్మరణతో అరటాకులలో నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించి, భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ చైర్మన్ దాచెనపెల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. ఏటేటా వార్షికోత్సవ ఉత్సవాలను దాతల సహకారంతో, గ్రామస్తుల



అండదండలతో, భక్తుల సందడితో కలియుగ భవంతుడైన, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి



వారి అనుగ్రహ, ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగుతూ, పాడిపంటలతో, ధన ధాన్య వృద్ధితో సకల సంపదలతో వర్ధిల్లుతారన్నారు.

## బోధన్ తెలంగాణ జాగృతి జిల్లా కమిటీ సభ్యుడు ఏం. ఏ.రజాక్ మీడియా సమావేశం ఏర్పాటు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి. 24.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని తెలంగాణ జాగృతి జిల్లా కమిటీ సభ్యుడు ఎమ్మే రజాక్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు బోధన్ పట్టణం నుండి ఎమ్మే రజాక్ తెలంగాణ జాగృతి కవిత ఆదేశాలనుసారం బోధన్ లో ఆయనకు సింహం గుర్తును జాగృతి పార్టీ కేటాయించింది తను 38. వార్డుల్లో తెలంగాణ జాగృతి తరఫున పోటీ చేయనున్నారు. గతంలో హౌసింగ్ లో అవినీతి జరిగింది గతంలో రెండుసార్లు మినిస్టర్ గా ఒకసారి ఎమ్మెల్యేగా ప్రస్తుతం మళ్ళీ ఎమ్మెల్యేగా పనిచేస్తున్న సుదర్శన్ రెడ్డి హౌస్ మిషన్ లో ఇంత అభివృద్ధి జరిగినా పట్టించుకోవడం లేదు అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే షకీల్ పది సంవత్సరాలు బోధనలు పరిపాలించారు ఆయన ఇక్కడ ఏ మంచి పనులు చేశారో చూపమనండి అంటూ ఎద్దేవా చేశారు బోధనలో వాటర్ ప్రాబ్లెమ్ వాటర్ ట్యాంకులు లేవు ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది బోధల్లో ఇద్దరు ఎమ్మెల్యేలుగా పని చేసిన వారు ఏమి ఉద్ధరించారు బోధన్ లో తెలంగాణ ఉద్యమకారులున్నారు వారిని మరిచిపోయినటువంటి బి ఆర్ ఎస్ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ ల వారు ఉద్యమకారులు మరిచిపోయారు ఇటు బోధన్ వర్ని బాన్సువాడ మండలాల్లో ఉన్న ఉద్యమకారులను మర్చిపోయినటువంటి ప్రభుత్వానికి కొత్తగా తెలంగాణ జాగృతి పార్టీ తరఫున కౌన్సిలర్గా పోటీ చేయవచ్చు తెలంగాణ ఎన్నికల అధికారుల ఆదేశాలనుసారం ప్రస్తుతం మన కేటాయించిన సింహం గుర్తుతో ప్రతి ఒక్క ఉద్యమకారుడు పోటీ చేయవచ్చు అన్నారు అయితే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ కొన్నిచోట్ల రిజర్వేషన్ వచ్చిన కూడా తారుమారు చేయడం అలాగే దానిపైన కోర్ట్ లో కేసులు కూడా వేయడం జరిగింది నేను కూడా గతం లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పనిచేసిన వాళ్ళం కాబట్టి ఇప్పుడు ప్రస్తుతం తెలంగాణ జాగృతి కవితక్క గారి పార్టీలోపోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. గతంలో ఉద్యమంలో కూడా మేము పాల్గొన్నము టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సైకిల్ ఇటు టిఆర్ఎస్ లో కూడా పది సంవత్సరాలు పని చేశారు. బోధన్ నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ కి ఏమి చేయలేదు పక్కనే ఉన్న బాన్సువాడ కాన్స్టిట్యూషన్ ఎమ్మెల్యే లక్ష్మి పుత్రుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి తను ఒక చావుకు వెళ్లడానికి కూడా తనకు హెలికాప్టర్ సిద్ధంగా ఉంది ఆయన చేసినంత మంచి పనులు ఎవరు కూడా చేయలేదని పోచారం శ్రీనివాస్ రెడ్డి కింద మీద పడి తన కాన్ఫెన్సీలో ఉన్న ప్రజల కోసం తాను పార్టీ మారడం జరిగింది అంతే తప్ప తన నియోజకవర్గంలో తాను మంచి పనులు చేస్తున్నారు షకీల్ అన్న నీక్కూడా చెడ్డ పేరు ఉంది గత పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ పార్టీలో ఉన్నారు



కాబట్టి మీరు మళ్ళీ ఎమ్మెల్యేగా గెలవాలని ఆశతో పార్టీలో ఉన్నారే తప్ప బోధనకి చేసింది ఏమీ లేదని అన్నారు అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా తన నియోజకవర్గం ప్రజల గురించి ఎప్పుడు ఆలోచించలేదు హరీష్ రావు కూడా తన నియోజకవర్గం గురించి చూసుకోవడం తప్ప ప్రజల పట్ల ఎప్పుడు ఆలోచించలేదు కాబట్టి మీ పార్టీ నుండి కవితక్క బయటకు రావడం తెలంగాణ జాగృతి పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి బోధన్ పట్టణంలో 38 వార్డులలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ జాగృతి సభ్యుడు రజాక్ అన్నారు ఆయన వెంట ఈరోజు డి ప్రవీణ్ కుమార్ బోధన్ నియోజకవర్గ సభ్యుడు రాఘవేందర్ కమిటీ సభ్యుడు ఫిర్దుస్ ఇర్ఫాన్ ఖాన్ బోధన్ తెలంగాణ జాగృతి పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలి!





**-రాష్ట్ర వ్యవసాయ చేనేత సహకార జౌళి మార్కెటింగ్ శాఖల మంత్రి నాగేశ్వరరావు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 24 తెలంగాణ పత్రిక:

రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మొగుళ్లపల్లి మండలం పాత విస్సిపేట గ్రామంలో రూ.13 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మార్కెట్ గోదాం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాలు పామాయిల్ సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో పామాయిల్ సాగు జరగడం లేదని పేర్కొన్నారు. రైతులను ప్రోత్సహిస్తూ పామాయిల్ సాగు విస్తరణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పామాయిల్ పంటను నిక్కచ్చిగా మద్దతు ధర లభిస్తుందని ఇప్పటికే టన్నుకు రూ.20 వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటలు సాగు చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. పామాయిల్ సాగుకు ఎకరానికి సంవత్సరానికి రూ.51 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలు లక్ష్యాల మేరకు పనిచేయాలని, నిర్దేశిత లక్ష్యాలు నెరవేర్చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతాంగానికి ఇప్పటివరకు లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రైతులకు 3 వేల కోట్లు సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించినట్లు తెలిపారు. 16 వేల కోట్ల వ్యయంతో ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.

# లైన్స్ క్లబ్ జర్నల్ ఆసుపత్రిని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహా దారులు పి. సుదర్శన్ రెడ్డి

తెలంగాణ దినపత్రిక : జనవరి 23. బోధన్ మండలం :




బోధన్ పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరల్ ఆసుపత్రిని బోధన్ శాసన సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ప్రారంభించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించదానికి ఈ ఆసుపత్రినీ బోధన్ లైన్స్ క్లబ్ ఏర్పాటు చేసింది. 24 గంటల వైద్య సేవలు ఆసుపత్రిలో ఐ సి యూ అందుబాటులో ఉండే విధంగా వంద రూపాయలతో వైద్య సదుపాయం పొందే అవకాశం కల్పిస్తుంది. పట్టణంలోని నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని ఈ ఆస్పత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బీన్ హంధాన్ లైన్స్ క్లబ్ ఐ హాస్పటల్ ట్రస్టీ బసవేశ్వర రావు లైన్స్ క్లబ్ సీనియర్ ప్రతినిది బాబూరావు ప్రతినిధులు యార్ల గడ్డ శ్రీనివాస్ రావు కొడాలి కిషోర్ కిలారు విజయ్ కుమార్ సూర భత్తుని శ్రీనివాస్ రావు డాక్టర్లు సిబ్బంది తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, బోధన్ సబ్ కలెక్టర్ వివేక్ మహతో, అంగన్వాడి జిల్లా అధికారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# 62వ డివిజన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పూరెల్ల సరోజ మధు అనుచరులతో కాంగ్రెస్ లో చేరిక

కరీంనగర్ టౌన్,జనవరి24(తెలంగాణ పత్రిక)




62 డివిజనలకు చెందిన దంపతులు పూరెల్ల సరోజ మధు,200 మంది అనుచరులతో పాటు 32,27 డివిజన్లకు చెందిన వారు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ వెలి చాలా రాజేందర్ రావు, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్టిఏ నెంబర్ పడాల రాహుల్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించినారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం తో పాటు నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల హయాంలో అనేక అవినీతి,అక్రమాలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై బిఆర్ఎస్, బిజెపి పార్టీలను వీడి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పూరెల్ల సరోజ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్నాను, దాంట్లో మహిళలకు ప్రాధాన్యత లేదు, కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిసి నా డివిజన్ ప్రజల కోరిక మేరకు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, నా డివిజన్లో ఎవరికి ఏ ఆపద వచ్చిన సహాయం చేయడానికి నేను ముందు వరసలో ఉంటా అని, బంపర్ మెజార్టీతో గెలిచి వస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, మల్లికార్జున రాజేందర్, శ్రావణ్ నాయక్, మూల రవీందర్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్,చర్ల పద్మ, ఉప్పరి విశాల్,కమ్రుద్దీన్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ (TSJA) 4వ వార్షికోత్సవ వేడుకలు

**-బదిరుల పాఠశాలలో అల్పాహారం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన టి.ఎస్.జె.ఏ నాయకులు**

తెలంగాణ పత్రిక జనవరి 24 సూర్యాపేట



తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాలుగో వార్షికోత్సవ వేడుకలు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా సూర్యాపేట సమీపంలో గల కాసరబాద్ రోడ్డు లో ఉన్న బదిరుల పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ,పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ అసోసియేషన్ ముందుకు తీసుకు వెళ్లేందుకు ఇప్పటివరకు సహకరించిన మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అసోసియేషన్ను ట్రేడ్ యూనియన్ స్థాయికి తీసుకు వెళ్లేందుకు అందరూ సహకరించాలని కోరారు. అల్పాహార పండ్ల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన జర్నలిస్టులు వంశీకృష్ణ శర్మ కొండా రవి లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు కోశాధికారి కొరివి సతీష్ యాదవ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుస్సా చంద్రశేఖర్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ సూర్యాపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశ గాని వెంకట్ గౌడ్ సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి తిరుపతి శ్రీనివాస్ నియోజకవర్గ నాయకులు యాతాకుల మధుసూదన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు

తెలంగాణ పత్రిక జనవరి 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో




గాయత్రి మానసిక దివ్యాంగుల సేవా సంస్థల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని సహకార్ నగర్ ప్రాంతంలో గల గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులైన పిల్లలతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ స్థాపకులు చట్టు లక్ష్మీనారాయణ నందిని, వైస్ ప్రెసిడెంట్ నాగయ్య , సంస్థ యాజమాన్యం ఆర్. సైదులు, పి. మంజుల పాల్గొన్నారు. మానసిక దివ్యాంగులైన పిల్లలు వద్దిరాజు రవిచంద్ర ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, సంస్థ నూతన క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ప్రేమాభిమానాల మధ్య ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# ర్యాంపులు లేక వాహనదారుల ఇక్కట్లు
# సర్పంచ్ పగడాల అధ్వర్యంలో నిర్మాణం




తెలంగాణ పత్రిక దమ్మపేట(జనవరి 24)

దమ్మపేట సిమెంట్ రోడ్లపై తిరిగే వాహనదారుల ఇబ్బందికర పరిస్థితులను అధిగమించడానికి దమ్మపేట పంచాయతీ పాలక వర్గం దృష్టి సారించింది. శనివారం దమ్మపేట మండల కేంద్రం ప్రధాన రహదారి నుండి సిమెంట్ రోడ్లను ఎక్కే వద్ద సిమెంట్ ర్యాంప్ ల నిర్మాణం దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. నిత్యం వాహనాల రాకపోకలతో కిటకిటలాడుతుండే మార్గాలు బాలాజీ థియేటర్ సెంటర్, రాజీవ్ గాంధీ సెంటర్, బస్టాండ్ కొత్తపేట సెంటర్, మార్కెట్ యార్డు సెంటర్లో ర్యాంప్ నిర్మాణాలతో పాటు, గ్రామంలో సిమెంట్ రోడ్ల గోతులను కాంక్రీటుతో పూడ్చారు. వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీను, దాసరోజు సరిత రామారావు, పసుమర్తి కుసుమాంబ రామభద్రం మరియు గ్రామస్తులు వెలిచెట్టి ఉమాకాంత్, పిట్టల శ్రీనివాసరావు, కుప్పాల రాంబాబు, పంచాయతీ సిబ్బంది కుప్పాల విజయ్, సింగ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా డ్రైవర్స్ డే దినోత్సవం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)24/01/26

గద్వాల డిపో మేనేజర్ సునీత మేడం ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డ్రైవర్స్ డే దినోత్సవం సందర్భంగా టీజీఎస్ఆర్టిసి గద్వాల డిపో మేనేజర్ సునీత మేడం ఆధ్వర్యంలో ఘనంగా డ్రైవర్స్ డే నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా గద్వాల ఆర్టీసీ డిపో నుండి కృష్ణవేణి చౌరస్తా మీదగా వాహన చోదకులకు డ్రైవర్లకు డ్రైవర్స్ డే శుభా కాంక్షలు తెలుపుతూ..రోడ్డు భద్రత సూత్రాలు తెలియజేయడం జరిగింది.

# ఫిటినెస్ లేని బస్సులను, వ్యాన్ లను
# తక్షణమే సిజ్ చేయాలి

తెలంగాణ దినపత్రిక జనవరి 24.బోధన్ మండలం:



బోధన్ పట్టణంలో గల ఆర్టీవో ఆఫీస్ నందు మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ కు. పిడి ఎస్ యు (ఎస్), టి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు శుక్రవారం రోజున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యు (ఎస్), జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్... టి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ బోధన్ పట్టణం మరియు డివిజన్ లలో కొనసాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల్లో నడపబడుతున్న ఫిట్ నెస్ లేని స్కూల్స్ బస్సులను, వ్యాన్ లను తక్షణమే సిజ్ చేయాలని లేని పక్షంలో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవు తారని, ఈ గురువారం నాడు జరిగిన శ్రీ సాయి ప్రసన్న హైస్కూల్ వ్యాన్ రోడ్డుపై నుండి కాలువలోకి అదుపు తాప్పాడన్ని చూడడం జరిగింది. ఇలాంటి సందర్భాలు ఇప్పటికే బోధన్ లో చాలా సార్లు పునరావృతం అయినాయి, అయిన కొంతమంది ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యలు పిల్లల సంరక్షణ పక్కకు నెట్టేసి,కేవలం ఫీజుల మాయాజాలం లోనే బ్రతుకుతున్నారు. ఇది ఇలానే ఉంటే ఇంకా ఇలాంటి పరిస్థితులు మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతూనే ఉంటాయి కాబట్టి ఆర్టీవో తక్షణమే ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను, వ్యాన్ లను సిజ్ చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

# యువకుడు శ్రీనాథ్ నాయక్ మృతి బాధాకరం

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)



మాడుగుల మండలం బావోజి తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరిలాల్ నాయక్ కుమారుడు శ్రీనాథ్ నాయక్ (25)అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శ్రీనాథ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీనాథ్ నాయక్ మృతి చెందడం బాధాకరమైన విషయమని హరిలాల్ నాయక్ ను ఓదార్చారు.ఆర్కపల్లి, బావోజీ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా బెల్టు షాపులు

## -కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ అధికారులు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో విచ్చలవిడిగా అధిక రేట్లకు మద్యం బెల్టు షాపులను నడిపిస్తూ దందా నిర్వహిస్తున్నారు వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులు ఉండటం వల్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపు నడుస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో ఎంతోమంది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి ఎక్సైజ్ శాఖ బెల్ట్ షాపులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది మద్యం బెల్ట్ షాపులు మండలంలో ఎక్సైజ్ అధికారుల అండతోనే నడుస్తున్నాయంటూ స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు విచ్చలవిడిగా నడుస్తున్న బెల్టు షాపులపై నిఘ ఏర్పాటు చేసి వారి ఆగడాలను అరికట్టి సామాన్య ప్రజలకు అండగా నివ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు

# ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సహకారం

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 24



తలకొండపల్లి మండలంలో పడమటి తండా గ్రామపంచాయతీ బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్టు ద్వారా పట్లవత్ లింగం నాయక్ ఇళ్లు నిర్మాణంలో భాగంగా స్టీల్, సిమెంట్ బస్తాలు ఇవ్వడం జరిగింది,ఈ రోజు నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా స్టీల్, సిమెంట్ బస్తాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులు రవికుమార్,లక్ష్మి రాములు నాణ్య,లాలు, బిచ్చ నాయక్ ,చందు,హనుమంతు, డాక్య, శంకర్,రాజేందర్ తదితరులు ఉన్నారు.

# లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

## -వైద్య అధికారి డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ గంభీరావుపేట క్లస్టర్ 120 మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేశారు టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొనట కొరకు సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ రజిత పిలుపు మేరకు పీపుల్స్ హాస్పిటల్ ముస్తాబాద్ డాక్టర్ శంకర్ 60 అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట డాక్టర్ సత్యనారాయణ 60 మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రీషన్ ఫుడ్ కొరకు 6 నెలలు పాటు దత్తత తీసుకున్నారు ఇందులో ప్రతి నెల 600 విలువ గల బియ్యం, పప్పు, నూనె, పల్లి, గ్రుడ్లు , ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డాక్టర్ అభినయ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ ఎస్ టిఎస్ సిహెచ్ఓ రమేష్ టీబి నోడల్ సీతామహాలక్ష్మీ తో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## -కాంగ్రెస్ ఎప్పుడు పేద ప్రజల కోసం ఆలోచిస్తుంది

తెలంగాణ పత్రికజహీరాబాద్ (ప్రతినిధి),జనవరి 24,



మొగుడంపల్లి మండలం లోని కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ బోయిని విష్ణువర్ధన్ గారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతి హామిల్లో '6 గ్యారంటీలను' అమలు చేయడంపై ప్రధానంగా దృష్టి సారించింది. 2025–26 బడ్జెట్‌లో ఈ పథకాల కోసం సుమారు 56,084 కోట్లను కేటాయించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ముఖ్యమైన పనులు,పథకాలు అమలవుతున్న మహాలక్ష్మి పథకం,మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా టీఎస్ఆర్టీసీ (TSRTC) బస్సుల్లో ఉచిత ప్రయాణం మరియు 500 కే సిలిండర్ పథకాలు అమలవుతున్నాయి.గృహ జ్యోతి అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించబడుతోంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య బీమా పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నారు.రైతురుణ మాఫీ సుమారు 25 లక్షల మంది రైతులకు సంబంధించి 21,000 కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. అని ఆయన గుర్తు చేసారు.అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు సుమారు 50,000 పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను చేపట్టినట్లు, నిర్మాణంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని పేదలకు 5 లక్షల ఆర్థిక సాయం అందించే ప్రక్రియ ప్రారంభమైంది. హైదరాబాద్ అభివృద్ధి మూసీ నది ప్రక్షాళన, మెట్రో రైల్ విస్తరణ మరియు రీజనల్ రింగ్ రోడ్డు (RRR) వంటి భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. హైడ్రా (HYDRAA): చెరువుల ఆక్రమణలను తొలగించి, పర్యావరణాన్ని రక్షించడానికి ఎంతో పటిష్టంగా పనులు చేపడితే, ప్రతిపక్షాలు అయిన బి.ఆర్.ఎస్ బీజేపీ లు, ప్రజలను రెచ్చగొట్టే పనులు చేస్తున్నాయి అని ఆయన ప్రతిపక్షాల పైన ఫైర్ అయ్యారు. కచ్చితంగా రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్ లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.

# గాలిపెల్లిలో సీఎం కప్ క్రీడల ప్రారంభం

తెలంగాణ పత్రిక జనవరి 24 తెలంగాణ పత్రిక





ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ క్రీడలను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ,క్రీడాకారులు సీఎం కప్ క్రీడల్లో తమ ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయిలో గాలిపెల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిరంతర సాధనతో క్రీడల్లో మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను కూడా పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యులు, ఈ తరం యువజన సంఘం అధ్యక్షుడు సుధగోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, నాయకులు, సీనియర్ క్రీడాకారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాలకు గొడుగులు, దుప్పట్ల పంపిణీ

## - లయన్ ఏరుకొండ రవీందర్ గౌడ్

ఆత్మకూర్, జనవరి 24, (తెలంగాణ పత్రిక):





ఆత్మకూరు మండలంలో పేదల సంక్షేమం లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్న ఆత్మకూర్ దేశాయి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పరకాల నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్ మరోసారి తన సేవా మనసును చాటుకున్నారు. ఆత్మకూరు మండలంలోని గుడెపాడు బస్టాండ్ వద్ద అరటి పండ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న పేద వ్యాపారులకు ఎండ, వర్షాల నుండి రక్షణగా ఎండ గొడుగులను పంపిణీ చేశారు. అదే విధంగా తిరుమలగిరి గ్రామంలో నిరుపేద వృద్ధులను గుర్తించి వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, "సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన పేదల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడమే నా లక్ష్యం. సేవ చేయడంలో రాజకీయాలు ఉండకూడదు. అవసరమైన చోట నా వంతు సహాయం అందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తాను" అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్, లయన్స్ రాజు, సోమయ్య, అనిత, దేవేందర్, రామకృష్ణ, టీ. సత్యనారాయణ, నాగబండి శివప్రసాద్, పాపని రవీందర్, రేవూరి దేవేందర్ రెడ్డి, బాదం వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంతో పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయగా, ఏరుకొండ రవీందర్ గౌడ్ సేవా దృక్పథాన్ని ప్రజలు అభినందించారు.

# ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన





అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 24, తెలంగాణ పత్రిక.

ములకలపల్లి మండలంలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా కొత్తగంగారం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన సుంకిపాక శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అలాగే ప్రభుత్వం నుంచి మంజూరయ్యే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించి ఇంటి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుంజా రమేష్ ని పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. తదుపరి పాత గంగారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు మిడియం ముత్యాలు కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అనంతరం తాళ్లపాయి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. అలాగే అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లను అందజేసి రైతులకు అండగా నిలిచారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సుంకవల్లి వీరభద్ర రావు ఆత్మ కమిటీ చైర్మన్, బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట ప్రజల సహనం పరీక్షకు గురి

-దుమ్ము--ధూళితో నిత్య నరకరా రింగురోడ్డు నిర్లక్ష్యమే కారణమా?

అశ్వరావుపేట ఆర్ సీ, జనవరి 24, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట పట్టణ ప్రజలు దుమ్ము--ధూళి మధ్య నిత్య నరకాన్ని అనుభవిస్తున్నారు. సెంట్రల్ లైటింగ్ పనులు, రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమైన నాటి నుంచి ఈ రోజు వరకు పట్టణ ప్రజల బాధలు తీరడం లేదు. ఏ ముహూర్తాన ఈ పనులు మొదలయ్యాయో కానీ, అప్పటి నుంచి దుమ్ము బారిన పడుతూ ప్రజల ఆరోగ్యం, జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటోంది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు వేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, మున్సిపాలిటీ పరిధిలోని కీలకమైన రింగురోడ్డు మాత్రం ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది. రింగురోడ్డు పనులు మొదలుకాకపోవడంతో అక్కడ నివసించే ప్రజలు రోజూ దుమ్ము ధూళితో జీవనం సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం దుమ్ము కారణంగా. పిల్లలు వృద్ధులు



దీర్ఘకాలిక రోగులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్వాసకోశ సమస్యలు, కంటి మంటలు, చర్మ వ్యాధులు పెరుగుతున్నాయని వారు వాపోతున్నారు. ప్రజల ప్రశ్నలు -- అధికారులే సమాధానం చెప్పాలి. రింగురోడ్డు పనులకు నిధులు లేవా. మున్సిపాలిటీ పరిధిలో ఉన్నప్పటికీ ఎందుకు ఈ నిర్లక్ష్యం. ఇప్పటికైనా రోడ్డు వేయాలనే ఆలోచన ఉందా. లేకపోతే కనీసం వన్?వే ట్రాఫిక్ విధానం అమలు



చేసి దుమ్ము ధూళి నుంచి ఉపశమనం కల్పిస్తారా. ప్రజల స్పష్టమైన డిమాండ్లు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రింగురోడ్డు పనులకు వెంటనే నిధులు మంజూరు చేయాలి తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలి తాత్కాలికంగా అయినా దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టాలి వన్?వే ట్రాఫిక్ విధానం అమలు చేయాలి లేదంటే అశ్వరావుపేట ప్రజల సహనం మరోసారి పరీక్షకు గురయ్యే పరిస్థితి తప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ





-శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవంలో మంత్రి ప్రత్యేక పూజలు

సంగారెడ్డి తెలంగాణ పత్రిక న్యూస్.....

అందోల్ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సామాన్య భక్తులతో కలిసి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వాతావరణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, ఎస్. కృష్ణారెడ్డి, చిట్టిబాబు, రామకృష్ణ, ప్రవీణ్, మున్నూరు కిషన్, ప్రదీప్ గౌడ్, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## బరితెగించిన గంజాయి ముఠా

# నిజామాబాద్ లో మహిళా కానిస్టేబుల్ ను కారుతో ఢీకొట్టిన గంజాయి బ్యాచ్







నిజామాబాద్ బ్యూరో, జనవరి 24, తెలంగాణ పత్రిక

గంజాయి ముఠాలు రెచ్చిపోతున్నాయి. నిజామాబాద్ లో నిర్మల్ నుంచి వచ్చిన గంజాయి బ్యాచ్ ఏకంగా సౌమ్య అనే ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ పైకి కారుతో ఢీకొట్టింది.. దీంతో ఆమె తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. గంజాయి సరఫరా చేస్తున్న ముఠా సమాచారంతో నిజామాబాద్ ఎక్సైజ్ పోలీసులు నిజామాబాద్ శివారులోని మాధవనగర్ వద్ద తనిఖీలు చేపట్టారు.. గంజాయి ముఠాను గుర్తించి పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కారు వద్దకు వెళ్లగా నిర్మల్ కు చెందిన గంజాయి ముఠా సభ్యులు కారుతో ఢీకొట్టారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను నగరం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో ఇద్దరు గంజాయి ముఠా సభ్యులు మహమ్మద్ సొఫియొద్దీన్, సయ్యద్ షోయల్ లను ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..

# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన కలెక్టర్

నిజామాబాద్ బ్యూరో, జనవరి 24, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ శివారులో గంజాయి ముఠా కారుతో ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ జి.సౌమ్యను నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సౌమ్య కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. సౌమ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ వుమెన్ కానిస్టేబుల్ పై హత్యా యత్నానికి పాల్పడడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీస్ కమిషనర్ ను కోరతామని అన్నారు. సౌమ్య వెంటిలేటర్ పై ఉన్నారని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ 48 గంటల పాటు అబ్జర్వేషన్ లో ఉంచాలని వైద్యులు తెలిపారని కలెక్టర్ వెల్లడించారు.



సౌమ్య ఆరోగ్యం సహకరించిన వెంటనే ఉన్నత స్థాయి వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించేలా ఏర్పాట్లు చేశామని, ఆమె వైద్యం కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వ పరంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

**విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్**

ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు అందరూ విధి నిర్వహణ సమయంలో స్వీయ భద్రతకు



ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. అభివృద్ధి పనుల ప్రగతిపై కలెక్టరేట్ లో శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ఘటనను ప్రస్తావించారు. విధి నిర్వహణలో ఉన్న తరుణంలో హత్యా యత్నానికి గురై తీవ్రంగా గాయపడిన సౌమ్య ఘటన తనను ఎంతగానో కలిచివేసిందని అన్నారు. విధులు నిర్వర్తించే సమయాలలో ఉద్యోగులు అందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు..

## ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలకు నిప్పంటించిన దుండగులు

-భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు




వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 24 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కుక్కునూరు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు నాలుగు ద్విచక్ర వాహనాలకు నిప్పంటించారు. గ్రామానికి చెందిన కొయ్యల నరసింహులు, భాను ప్రసాద్, తలారి బిక్షపతి, పోతుల యాదగిరి లా ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలకు నిప్పంటించారు ఈ సంఘటనలో రెండు వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. మరో రెండు వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గతంలో ఇలాంటి సంఘటనలు గ్రామంలో రెండు మూడు సార్లు జరిగాయని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు ఇకనైనా పోలీసులు ఇలాంటి ఘటనలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను వేడుకుంటున్నారు

## ఉపాధి హామీ వీబీ,జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

-ఏ,ఐ,సి,సి నేషనల్ మహిళ సెక్రెటరీ మయూరి సింగ్ డిమాండ్




భిక్కనూరు,జనవరి 24 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ,ఐ,సీ,సీ, నేషనల్ మహిళా సెక్రెటరీ మయూరి సింగ్ పాల్గొని, మహిళలను ఉద్దేశించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ,గ్రామీణ పేదల పొట్ట కొడుతుందని ధ్వజమెత్తారు,ఈ క్రమంలో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమిత రావు పాల్గొని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రస్తుత కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం"వికసిత్ భారత్ గ్యారెంటీ"పేరిట మార్పులు చేస్తూ పేదలకు పని దూరం చేస్తుందని విమర్శించారు,గతంలో 100 రోజులు ఉన్న పని దినాలను ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజులకు పనులపై నిషేధం విధించారు,దీనివల్ల కూలీలకు పని అవకాశాలు తగ్గి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది,నిధుల కేటాయింపులో జాప్యం చేయడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,డిజిటల్ అటెండెన్స్ వంటి నిబంధనలతో సామాన్య మహిళా కూలీలకు ఉపాధి కరువవుతుందని వారు మండిపడ్డారు,కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం, వేబీ,జీ రామ్ జీ చట్టాన్నితక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు,పాత( ఎంజీఎన్ఆర్ జీఏ) ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని,గ్రామ పంచాయతీలకు ఉన్న అధికారాలను తిరిగి కల్పించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న వంటగ్యాస్ పై జి,ఎస్,టి విధిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్ఞానేశ్వరి, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బల్యాల రేఖ తో పాటు వివిధ గ్రామల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

-- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 జనవరి

మున్సిపల్ ఎన్నికలకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. శనివారం నర్సాపూర్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో, తాహసిల్దార్ , ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ,ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మునిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మహిపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఏం పి డి ఓసిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతోఓటర్ ప్రతిజ్ఞ



**సంగారెడ్డి తెలంగాణ పత్రిక....**

సంగారెడ్డి పట్టణంలోని రామ్ నగర్ లోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. (డిసిఇబి) నాకు ప్రాముఖ్యతను తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి పౌరుడు ఓటు హక్కు గురించి తెలుసుకొని ఓటుకునటువంటి విలువ ఏమిటి అనేది తెలుసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఓటర్ అవగాహన సదస్సుపై ఓటుకు ఉన్నటువంటి హక్కులపై అవగాహన కల్పించిన సందర్భంగా కార్యదర్శి లింభాజీ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి పట్టణంలో ప్రతి ఊర్లో ఎక్కడైనా ఓటు హక్కు అనేది మన యొక్క ప్రజాస్వామ్యంలో ఓటుకున్న ప్రాముఖ్యత గురించి అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగినది. ఇలాంటి అప్పుడు ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కు గురించి అవగాహన ఉండి తీరాలని లింభాజీ తెలిపారు.

## ఘనంగా విస్డం రేసింగ్ పౌండేషన్ వార్షికోత్సవం

**-రోగులకు, అనాథలకు ఆర్థిక సాయం, అన్నదానం**



**సదాశివపేట జనవరి 24 (తెలంగాణ పత్రిక)**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కేంద్రానికి చెందిన విస్డం రేసింగ్ పౌండేషన్ రెండో వార్షికోత్సవంను పౌండేషన్ సభ్యులు శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రోగులకు అనాథలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా సంగారెడ్డిలోని, గొల్లగూడెం రోడ్ మార్గంలోని నిర్మల రీహబులేషన్ సెంటర్?లో ఉన్న వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు, అనాథలకు విస్డం రేసింగ్ ఫౌండేషన్ సభ్యులు అన్నదానం చేశారు. అంతేకాకుండా రీహబులేషన్ సెంటర్?కు ఆర్థిక సహాయం అందచేశారు. అంతకముందు వార్షికోత్సవం సందర్భంగా అనాథలతో కలిసి పౌండేషన్ సభ్యులు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు అందులోని రోగులతో, అనాథలతో మాట్లాడారు. ఈ సందర్భంగా పౌడేషన్ సభ్యులు వారి సమస్యలను అడిగి తెలుసుకొని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విస్డం ఫౌండేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైవర్ను గుర్తిద్దాం - డ్రైవర్ను గౌరవిద్దాం

**-కోదాడ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ**



**కోదాడ : జనవరి 24 (తెలంగాణ పత్రిక)**

డ్రైవర్స్ డే సందర్భంగా శనివారం కోదాడ ఆర్టీసీ డిపో నందు డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ డ్రైవర్ సోదరులకు గులాబి పువ్వులను అందజేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ మాట్లాడుతూ. డ్రైవర్ సోదరులు ప్రాణాన్ని ఫణంగా పెట్టి సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న డ్రైవర్ సోదరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్టీసీ లాభదాయకంగా నడవడానికి చేస్తున్నటువంటి వారి కృషికి ప్రత్యేక డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లు ఎస్ ఎస్ రావు, శ్రీధర్, మరియు హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత





**-ఎక్సైజ్ ఉద్యోగుల ఆందోళన**

**నిజామాబాద్ బ్యూరో, జనవరి 24, తెలంగాణ పత్రిక**

నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. గంజాయి ముఠా కారు తో ఢీకొట్టిన వ్యవహారంలో నిందితులను వెంటనే పట్టుకొని చర్యలు తీసుకోవాలని అధికారుల వేధింపులు పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు సిబ్బంది కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. అధికారులు వచ్చి సముదాయించినా ఆందోళన కొనసాగించారు. కొందరు అధికారులు పేరు కోసం స్వప్రయోజనాల కోసం ఇతర రాష్ట్రాలు జిల్లాల గంజాయి స్మగ్లర్ల తో సంబంధాలు ఏర్పాటు చేసుకొని దాడులు చేస్తున్నారని అలాంటి పరిస్థితుల్లో సిబ్బంది బలి అవుతున్నామని తీవ్ర ఆరోపణలు చేశారు. వెంటనే సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆందోళనకారుల వద్దకు వచ్చి మాట్లాడారు. మీ దిమాండ్లు సమస్యలు చర్చిద్దామని తన ఛాంబర్ కు ఆహ్వానించారు. దీంతో ఎక్సైజ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో ఆందోళనకారుల ప్రతినిధుల బృందం డిసి వద్దకు వెళ్ళి సమస్యలు చర్చించారు. కొందరు అధికారులు వేధింపులు ఆపాలని సిబ్బందికి రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కానిస్టేబుల్ సౌమ్య కుటుంబాన్ని ఆదుకోవాలని తమ డిమాండ్ లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఎక్సైజ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రవి తెలంగాణ పత్రికతో చెప్పారు. తప్పుడు కేసులు స్మగ్లర్ల తో సంబంధాలు కిందిస్థాయి సిబ్బంది పై వేధింపులు పని ఒత్తిడి లాంటి విషయాలపై ప్రధానంగా ఆందోళనకారులు గళమెత్తారు..

**ప్రాణాపాయ స్థితిలోనే కానిస్టేబుల్ సౌమ్య**

గంజాయి ముఠాను నిలువరించే క్రమంలో ముఠా సభ్యులు కారుతో మహిళా ఎక్సైజ్ కానిస్టేబుల్ ఢీకొట్టారు. ఎక్సైజ్ పోలీసులు నగర శివారులోని మాధవనగర్ వద్ద గంజాయి ముఠాను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కారువద్దకు వెళ్లగా నిర్మల్ కు చెందిన గంజాయి ముఠా సభ్యులు కారుతో ఢీకొట్టారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు గంజాయి ముఠా సభ్యులు మహమ్మద్ సొఫియొద్దీన్, సయ్యద్ షోయల్ లను ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమాచారం. అయితే సౌమ్యపై నుంచి... కారు వెళ్లడంతో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆరోగ్య పరిస్తితి ఇంకా ఆందోళనకరం గానే ఉంది

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**ముధోల్:24జనవరి(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎన్నికల సీనియ ర్ అసిస్టెంట్ జయ రావు మాట్లాడు తూ ..ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి అర్హు డైన పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నా రు.ఎలాంటి భయాలు, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కునువినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన ఆయుధమన్నారు. యువత ముందుకొచ్చి ఓటు హక్కును వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని పేర్కొన్నా రు. దీంతో జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావు, ట్రైనింగ్ డిప్యూటీ తహసిల్దార్ ఉదయ్, సీనియర్ అసిస్టెంట్ బాలకిషన్,జీపీవో లు కౌసర్ ఖాన్, నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆమీర్ కుసురు, పీఈటి మచ్చగిరి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలో జాతీయ బాలికల దినోత్సవం

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 24**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో శనివారం రోజున జాతీయ బాలిక దినోత్సవంను ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వీ.వాని, డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.ఎం. ప్రభాకర్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ బాలికల దినోత్సవం ను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సముచిత స్థానం పొందాలంటే ప్రతి ఒక్క బాలిక విద్యను అభ్యసించినట్లయితే మహోన్నతమైన కీర్తి ప్రతిష్టలతో సమాజంలో మంచి గుర్తింపు పొందవచ్చని, హక్కులను సాధించవచ్చని తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని బి.జెడ్.సి.ఫస్ట్ ఇయర్ కే.రాధిక పోస్టర్ ప్రజెంటేషన్ ప్రదర్శించగా ప్రిన్సిపాల్ అభినందించారు జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని పలువురు విద్యార్థులు ఉపన్యాసాలతో పాటలతో అలరింపజేశారు ఇట్టి కార్యక్రమంలో టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్.జే.శ్రావణ్ కుమార్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఆదివిష్ణు, డాక్టర్. కె. వి.బిక్షమయ్య, మనోహర్,శ్రీనివాస్ సుచరణ్,కృష్ణ ప్రసాద్,జగన్నాథం మహేష్,దీపిక భార్గవి, రమ్య, శంకర్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## జిన్నారంలో సన్నాహక సమావేశం -- పటాన్చెరు మార్కెట్ కమిటీపై మంత్రి హామీ

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 24 తెలంగాణ పత్రిక**

జిన్నారం లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మెదక్ జిల్లా ఇన్?చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక ప్రకటన చేశారు. పటాన్చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇప్పటికీ పెండింగ్?లో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఐఈసారి పటాన్చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్కు కేటాయించబడిన నేపథ్యంలో, పటాన్చెరు మండలం నందిగామ గ్రామానికి చెందిన శివానందంకు ఈ అవకాశం దక్కిందని మంత్రి వివేక్ తెలిపారు. శివానందం ను మార్కెట్ కమిటీ చైర్మన్?గా నియమించే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. పటాన్చెరు మార్కెట్ కమిటీని త్వరలోనే ఏర్పాటు చేస్తామని, మున్సిపల్ ఎన్నికలకు ముందే



లేదా మున్సిపల్ ఎన్నికల అనంతరం అయినా సరే, శివానందం మార్కెట్ కమిటీ చైర్మన్?గా ప్రమాణ స్వీకారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషికి తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందని, అర్హులైన వారికి బాధ్యతలు అప్పగిస్తామని మంత్రి పేర్కొన్నారు. పటాన్చెరు ప్రాంత అభివృద్ధిలో భాగంగా మార్కెట్ కమిటీ ఏర్పాటు కీలకమని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ ఇన్?చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇన్?చార్జ్ నీలం మధు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బాలికలు అన్ని రంగాల్లో ఇంకా రాణించాలి మండల విద్యాశాఖాధికారి

**అశ్వారావుపేట ఆర్ సి, జనవరి 24, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో మండల విద్యా వనరుల కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు పడాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు షబానా, షకీల్ లు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ, బాలికలు బాగా చదువుకొని విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించి సమాజంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. పోటీల అనంతరం బాలికల సమస్యలు, వాటిని ఎలా అధిగమించాలి అనే అంశంపై షబానా అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థినులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎ.



వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ లేని ఆసుపత్రి.చందానగర్ ప్రజలకు శాపంగా మారిన విజయ నర్సింగ్ హోమ్

-రోజుకు వందమందికి పైగా ఓపీ పేషెంట్లు.
-రోడ్లపై అడ్డంగా వాహనాలు. కాలనీ వాసుల ఆగ్రహం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 24, (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్ డివిజన్ లో ఉన్న ప్రముఖ విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రి స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు కారణంగా మారింది. రోజుకు 100 మందికి పైగా ఓపీ పేషెంట్లు ఆసుపత్రికి వస్తుండగా, సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల చుట్టుపక్కల కాలనీల వాసులు రోజూ నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్లపై వాహనాల కబ్జా. ట్రాఫిక్ జామ్?లు నిత్యకృత్యం ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువుల వాహనాలు ప్రధాన దారిపై, అపార్ట్మెంట్ల ముందు అడ్డంగా నిలపబడుతున్నాయి. దీని వల్ల మాధవ బృందావన్ అపార్ట్మెంట్స్, ఫ్రెండ్స్ కాలనీ, రాజేందర్ రెడ్డి నగర్, అర్జున్ రెడ్డి కాలనీ, గిరిజ మార్వెల్స్ అపార్ట్మెంట్స్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడిచే వారు, స్కూల్ పిల్లలు, వృద్ధులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయలు వసూళ్లు. కనీస సౌకర్యాలు లేవా చికిత్స పేరుతో రోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యం, కనీసం పార్కింగ్ స్థలం కూడా ఏర్పాటు చేయకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. విద్యావంతులమని చెప్పుకునే ఆసుపత్రి నిర్వాహకులు స్థానికుల సమస్యలను పట్టించుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని కాలనీ వాసులు మండిపడుతున్నారు. ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న పరిస్థితి నిత్యం వందల మంది ప్రయాణించే రద్దీ దారిపై వాహనాలు అడ్డంగా నిలపడం వల్ల ట్రాఫిక్?కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అంబులెన్స్లు కూడా సకాలంలో వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇది ఎప్పుడైనా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. అధికారుల స్పందన కోరుతున్న ప్రజలు ఈ అంశంపై జిహెచ్ఎంసి అధికారులు, మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పార్కింగ్ సదుపాయం లేని విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే ఆసుపత్రి నిర్వహణకు నోటీసులు జారీ చేసి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని



కోరుతున్నారు. కాలనీ వాసుల హెచ్చరిక తక్షణ చర్యలు తీసుకోకపోతే, ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు, నిరసనలు చేపడతామని స్థానిక కాలనీవాసులు స్పష్టం చేస్తున్నారు..

## అన్నదానంతో ప్రజాసేవకు అర్థం చెప్పిన నాయకత్వం

-భూపతి శ్రీనివాసరావు -- మూడు జయరాం
-ఆధ్వర్యంలో రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 24( తెలంగాణ పత్రిక)

రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు భూపతి శ్రీనివాసరావు, మూడు జయరాం ముందుండి నిర్వహిస్తూ అన్నదానంతో ప్రజాసేవకు అర్థం చెప్పారు. ఈ సందర్భంగా ముందుగా పేదలు, నిరుపేదల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నదానం స్వీకరించగా, సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు పొందింది.





అనంతరం రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతి శ్రీనివాసరావు, మూడు జయరాములు మాట్లాడుతూ, మద్దిరాజు రవిచంద్ర ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడని కొనియాడారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూపతి శ్రీనివాసరావు, మూడు జయరాములు నిరంతరం కృషి చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రశంసలు వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,జనవరి 24(తెలంగాణ పత్రిక)

37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని, "అరైవ్ - అలీవ్" అవగాహనా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

హెల్మెట్ ధారణ ప్రాణరక్ష - కలెక్టర్ పమేలా సత్పతి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ARRIVE - ALIVE కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు అవుతోందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా మన దేశంలో 22 కోట్ల 10 లక్షల బైక్లు ఉన్నాయని, ప్రమాదాలు జరిగినప్పుడు తలకి గాయం కాకుండా ఉంటే ప్రాణాపాయం తప్పుతుందని గుర్తుచేశారు. వాహనదారులు వ్యక్తిగత భద్రత పాటిస్తూనే, ఇతరులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ తరపున



హెల్మెట్లను పంపిణీ చేశారు.

90 శాతం ప్రమాదాలను నివారించవచ్చు - సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ గతేడాది గణాంకాలను వివరించారు. గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మరణించగా, అందులో 40 శాతం (80 మంది) టూ వీలర్ వాహనదారులే. మరణించిన వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని,




ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కొనసాగిన ర్యాలీ మార్గం:

పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ.. బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోట, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, కమాన్ చౌరస్తా మీదుగా సాగి తిరిగి పరేడ్ గ్రౌండ్?లో ముగిసింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదక్‌లో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

-విద్యతోనే బాలికల బంగారు భవిష్యత్తు
-అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 24 జనవరి

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ రెసిడెన్షియల్ స్కూల్ ఉ కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడిన అదనపు ఎస్పీ గారు, నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారని తెలిపారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ప్రతిభతో పాటు ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్య అనేది బాలికలకు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అది భవిష్యత్తును మార్చే శక్తిని ఇస్తుందని అన్నారు. బాలికల రక్షణ, భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించిన ఆయన, అన్యాయం



జరిగినప్పుడు మౌనంగా ఉండకూడదని, ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతూ మహిళలు, బాలికల భద్రత కోసం పనిచేస్తున్నాయని, అవసరమైన సందర్భాల్లో వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ



కనబరిచిన విద్యార్థినుల తల్లిదండ్రులను సత్కరించి, నాటకాలు, క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. చివరగా బాలికల రక్షణ, విద్య, అభివృద్ధి కోసం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయ, డీడబ్ల్యూఓ హేమ భార్గవి, ప్రిన్సిపాల్ తార సింగ్, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత, సీడీపీఓ వెంకటరమణమ్మ, ఐసీపీయస్ కోఆర్డినేటర్ రాహుల్, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పాలేరు నంబర్ వన్..!

-పేదల పాలిట ఆపద్బాంధవుడు మంత్రి పొంగులేటి 109 మందికి రూ.38.70 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



తెలంగాణ పత్రిక జనవరి 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గనిర్దేశంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో దూసుకెళ్తుందని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని మంత్రి నివాసంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మొత్తం 109 మంది బాధితులకు రూ.38.70 లక్షల విలువైన చెక్కులను అందజేస్తూ పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

సాగు, తాగునీటిలో అగ్రగామి.

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలు, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేయాలని కోరారు. అంకితభావంతో పనిచేయాలి.నూతనంగా ఎన్నికైన సర్పంచ్?లు గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ ప్రాతినిధ్యం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చైనా మాంజా పట్ల జాగ్రత్తగా ఉండాలి: కంజర్ల కృష్ణమూర్తి చారి

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 24 తెలంగాణ పత్రిక



భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీ, మాంజా రోడ్డుపై చైనా మాంజా ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న లక్ష్మీనారాయణ అనే యువకుడికి, రోడ్డుపై వేలాడుతున్న మాంజా తగిలి గొంతుపై గాయం అయింది. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన యువకుడిని మెడీకవర్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి ఆసుపత్రిని సందర్శించి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువకుడి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం నగదు సహాయం అందజేశారు. అలాగే బండి పాండు కూడా నగదు సహాయం అందించారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ, చైనా మాంజా వల్ల జరుగుతున్న ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రోడ్లపై జాగ్రత్తగా వాహనాలు నడపాలని, మెడకు స్కార్ఫ్ వంటి రక్షణ సాధనాలు ధరించాలి, అలాగే కైట్ స్ప్రింగ్ ప్రొటెక్షన్ రాడ్స్ వాడాలని విజ్ఞప్తి చేశారు. చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నివారించాలని కోరారు.

## కాంగ్రెస్ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి చేరికలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 24:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. అనంతరం పండగ వెంకటేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్?లను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హన్మంత్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూౌ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, ఏఆర్ సాదు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, శివారెడ్డి, నరసింహారెడ్డి, రాజు చారి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో ఘనంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 24, తెలంగాణ పత్రిక.



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు ,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ,మాజీ ట్రైకార్,మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ,మండల నాయకులు ఉన్నారు.

## భారతి నగర్‌లో 9.44 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన మేయర్ విజయలక్ష్మి





పటాన్చెరు నియోజకవర్గం జనవరి 24 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని 111వ డివిజన్ భారతి నగర్‌లో, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.9.44 కోట్ల నిధులతో నిర్మించిన రైతు బజార్‌తో పాటు రెండు కమ్యూనిటీ హాల్ భవనాలను హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ప్రొటెం స్పీకర్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ, గతంలో ఉన్న రైతు బజార్‌ను సుమారు రూ.6 కోట్ల వ్యయంతో పూర్తిస్థాయిలో రీ--మోడలింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. రైతు బజార్?లో కూరగాయలు, పండ్లు, పూలు, మాంసం, నిత్యావసర సరుకులు ఒకే చోట లభించేలా ఆధునిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. వెజ్, నాన్‌వెజ్ దుకాణాలతో పాటు డ్వాక్రా మహిళలు తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రత్యేకంగా దుకాణాలు కేటాయించామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటిశ్వరులను చేయాలనే లక్ష్యంతో పాలన కొనసాగిస్తున్నారని మేయర్ తెలిపారు. రైతు బజార్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేశామని వెల్లడించారు. అదేవిధంగా, ఎంఐజీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కమ్యూనిటీ హాళ్లు స్థానిక ప్రజలకు వివాహాలు, సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారులుతో యువజన అధ్యక్షులు ఆటలు

-జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వేముల నరేష్

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 24, తెలంగాణ పత్రిక.



ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమంతో పాటు ఆట పాటలు కూడా ఎంతో అవసరం అని రాష్ట్రంలో సియం కప్పు కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషం అని కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ అన్నారు.మండల పరిధిలోని జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శాంతి నగర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలొ చిన్నారులతో కలసి వేముల నరేష్ ఆటలు అడినారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సియం కప్పు కార్యక్రమం వలన మళ్ళీ బాల్యం గుర్తుకు వచ్చింది అని చిన్నప్పుడు పాఠశాలలో ఖో ఖో,కబడ్డీ అటలు ఆడిన రోజులు గుర్తుకు వచ్చాయి అని అన్నారు.జీవితంలో ఎంత దూరం ప్రయాణం చేసిన ఎన్ని గమ్యలు చేరుకున్న ఎన్ని పదవులు అనుభవించిన తిరిగిరానిది బాల్యం అని అన్నారు.అలాంటి బాల్యం గుర్తులు ఇప్పుడు శాంతీనగర్ గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలసి ఆటలు ఆడటంతో మళ్ళీ బాల్యంలోకి వెళ్లినట్టుందని అన్నారు. క్రీడలు మానసిక,శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి





-పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.

-వాడవాడలా తిరిగి అన్ని వాడల్లో అభివృద్ధి చేస్త

-22.27 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు.

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 24 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణంలోని 1వ వార్డులో 1.01 కోట్లు, 2వ వార్డులో 88.36 లక్షలు, 3వ వార్డులో 78.80 లక్షలు, 8వ వార్డులో 3.12 కోట్లు,9 వ వార్డులో 2.45 కోట్లు, 11 వ వార్డు లో 2.94 కోట్లు,14 వ వార్డు లో 89.77 లక్షలు,15 వ వార్డు లో 03.33 కోట్లు,16 వ వార్డులో 84.21లక్షలు,31 వ వార్డులో 2.96 కోట్లు, 32 వ వార్డులో 69.39 లక్షలు, 33 వ వార్డులో 69.94 లక్షలు మరియు 15,17 వార్డు ల్లో బిటీ రోడ్ల నిర్మాణం కోసం 1.65 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి తాను ప్రజల కోసం ఎలాంటి అభివృద్ధి పనులు అడిగినప్పటికీ కాదనకుండా మంజూరు చేస్తున్నారని చెప్పారు. పెద్దపల్లి అభివృద్ధి ధ్యేయంగా మరింత దూకుడుగా అడుగులు వేస్తున్నామని.అర్బన్ ఇన్రా ఫ్రస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యుఐడీఎఫ్) నిధులు రూ.63 కోట్లు పెద్దపల్లి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేయించడం జరిగింది అని అన్నారు. పట్టణములో ఏ వార్డులో కానీ నిలిచిపోయిన సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. ప్రజలకు సమన్యాయం చేయడం కోసమే పనిచేస్తున్నానని నాకు ఏ వ్యాపారాలు లేవని ఎప్పుడు ప్రజల తోటే మమేకమై మీ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నాను అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నా మీద ఉన్న అభిమానంతో మీరు నన్ను ఎమ్మెల్యే ను చేస్తే వాడవాడలా తిరిగి అన్ని వాడల్లో అభివృద్ధి చేస్తాను అన్నారు అలాగేపెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని గతంలో నిర్వీర్యం అయిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెద్దపల్లి పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,10 లక్షల ఆరోగ్య శ్రీ. సన్న బియ్యం, రేషన్ కార్డు లతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అందిస్తున్నామన్నారు.అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అని గుర్తు చేశారు. ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధిని, ప్రతి సమస్యను తాను ప్రత్యక్షంగా చూస్తూ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజల కోసం ఒకవైపు అభివృద్ధి, ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న తమను గుర్తించాలని ఆయన మున్సిపల్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు, పెద్దపల్లి పట్టణ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తీర్చేందుకు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మున్సిపల్ సిబ్బందిమాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పలు వార్డుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత







-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 24, తెలంగాణ పత్రిక

ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు . మై ఇండియా .. మై ఓట్ అనే థీమ్ తో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల ఉద్యోగులు భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. అని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో ఇటీవల గ్రామపంచాయతి ఎన్నికలు అందరి సహకారంతో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని వివరించారు. 18 ఏండ్ల వయసు వచ్చిన వారు అందరూ ఓటు వేయవచ్చుని, నిర్ణీత వయసు వచ్చిన వారు అన్ని ఎన్నికల్లో పోటి చేసే హక్కు ఉందని తెలిపారు. ఓటు హక్కు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని, దీనికి ఎంతో మంది అధికారులు సేవలు అందిస్తారని పేర్కొన్నారు.

### -సీనియర్, నూతన ఓటర్లకు సన్మానం

ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ ఓటర్లు, నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువ ఓటర్లను ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ శాలువాతో సన్మానించారు. అలాగే నూతన ఎపిక్ కార్డులు అందజేసి, అభినందించారు.కార్యక్రమాల్లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి





-పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతుల నిర్వహణ

-సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి,జనవరి 24 ( తెలంగాణ పత్రిక )

ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందెలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలంలోని పూసాల లోని ఎంపిపిఎస్, పల్లె దవాఖానా ,భూపతి పూర్ లోని కేజీబీవీ, బీసీ బాలుర గురుకుల పాఠశాల, సుల్తానాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా, గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూపతి పూర్ కేజిబీవీ లోని 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించి ప్రతి ఒక్కరికి 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేజిబీవీ కాంపౌండ్ వాల్, మరమ్మత్తు పనులుపూర్తి చేయాలన్నారు. పూసాల ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు. పాఠశాలలో ఎఫ్. ఎల్. ఎన్ అమలు పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలో జరుగుతున్న పర్యావరణ పరీక్షను కలెక్టర్ పరిశీలించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, రాబోయే పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా రెగ్యులర్ స్టడీ అవర్స్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ లోనే అంబేద్కర్ చౌరస్తా నుంచి గట్టెపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు సజావుగా నిర్వహించాలని, విస్తరణ లో భాగంగా ఇండ్లు కోల్పోయిన ప్రజలను తరలించి పాత ఇండ్ల కూల్చివేత పనులు రెండు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ తాహసిల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎం.పీ.ఓ. సమ్మిరెడ్డి, ఆర్‌డబీ డీఈ రవి కిరణ్, ఏఈ గుణ శేఖర్ రెడ్డి,కేజీబీవి ఎస్.ఓ స్వప్న , ఏఈపిఆర్ ,బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ చంద్రయ్య, అధికారులతో సమీక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 24, తెలంగాణ పత్రిక

జిల్లాలో డ్రగ్స్ , మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికా రులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి



గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి తో కలిగే ఇబ్బందులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వివిధ రకాల పోటీలు నిర్వహించాలని సూచించారు.అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. సమావేశంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన

### -కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 24



రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పాల్వంచ పట్టణంలో ఉన్న అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ఎంపిక చేసిన గదులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అనుగుణంగా గదుల ఏర్పాటు, స్థల వినియోగం, అంతర్గత ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి విభాగానికి కేటాయించే గదులను స్పష్టంగా గుర్తించి, నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ రిసీవింగ్ ప్రక్రియలు క్రమబద్ధంగా జరిగేలా స్థల ఏర్పాట్లు ఉండాలని, కౌంటింగ్ నిర్వహణకు అనువైన విధంగా సరిపడ స్థలం, వెలుతురు, గాలి ప్రసరణ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టి డి పి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 24,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం టీడీపీ శ్రేణులు చందానగర్ డివిజన్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి కార్యకర్తల సంక్షేమ నిధి రథసారథి నారా లోకేష్ జన్మదిన వేడుకలు బి.వి. సుబ్బారావు, నామిని వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒక్క పిలుపుతోఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసినటువంటి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు లోకేష్ జన్మదిన వేడుకల కార్యక్రమం ను ఒక కన్నుల పండుగల జరుపుకున్నారు..

# సమ్మక్క--సారక్క జాతర వ్యవహారంలలో తీవ్ర వివాదం

కరీంనగర్ టౌన్,జనవరి24(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా మల్కాపూర్ గ్రామంలో సమ్మక్క--సారక్క జాతర వ్యవహారంలలో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. పవిత్రమైన జాతర నిర్వహణ అంశాలను కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత స్వార్థాలకు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు గ్రామంలో గట్టిగా వినిపిస్తున్నాయి.వివాదం పేరుతో ఒక వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, వ్యక్తిగతంగా దూషణలు, అవమానాలకు పాల్పడుతున్నారని బాధిత వర్గం తీవ్రంగా ఆక్షేపిస్తోంది. జాతర నిర్వహణ, ఏర్పాట్లలో ఉన్న విభేదాలను కోరినట్టు రెచ్చగొట్టి గ్రామంలో ఉద్రిక్తత పెడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.సమ్మక్క--సారక్క జాతరలో ఉన్న నిర్వహణలో స్పష్టత లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు అక్రమంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వివాదం రోజురోజుకూ ముదిరిపోతుండటంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొని, శాంతిభద్రతల పరంగా కూడా ఆందోళన పెరుగుతోంది.స్థానికులు అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని జాతర నిర్వహణపై స్పష్టత తీసుకొచ్చి, నిజమైన హక్కులు, బాధ్యతలను తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ



వివాదం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్

--నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

-టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 24 జనవరి

నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల ననుసరించి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి బృందం మెదక్ జిల్లా, శంకరంపేట్-ఆర్ మండలం, కాజాపూర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది.పాల్య బద్రు నాయక్, పాల్య శంకర్ నాయక్, బానోతు ప్రకాష్, నేనావత్ అనిల్ సంకాపూర్ తండా నార్సింగి మండలానికి చెందిన వారు నిందితుల నుండి రూ8,725/- నగదు మరియు 04 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.స్వాధీనం చేసుకున్న నగదు, మొబైల్ ఫోన్లు, నిందితులను శంకరంపేట్-ఆర్ పోలీస్ స్టేషన్ ఎస్?ఐ కి తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం అప్పగించడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ,జూదం, పేకాట, బెట్టింగ్ వల్ల కుటుంబాలు నష్టపోతున్నాయని, యువత తప్పుదారులు ఎంచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం



తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.సమాచారం తెల్పినా వారి పెర్లు గోప్యంగ ఉంచుతామని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజా శేఖర్ రెడ్డి తెలిపారు.

## బాలికల సాధికారతే దేశాభివృద్ధికి పునాది





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 24, తెలంగాణ పత్రిక

జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల మండలంలోని పెద్దూరులో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలికల విద్య ప్రాముఖ్యత, బాల్యవివాహాల నివారణ, పోషణ మరియు ఆరోగ్య సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు.బాలికలు చదువుతో, ఆత్మవిశ్వాసంతో ఎదిగితే కుటుంబం, సమాజం మరియు దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.జె.శ్రీనివాసరావు అన్నారు. బాలికలను గౌరవించే, రక్షించే మరియు ప్రోత్సహించే వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాసర్ల పావని, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ. చింతోజు భాస్కర్, న్యాయవాదులు శ్రీ. ఆడెపు వేణు, శ్రీ. గుర్రం ఆంజనేయులు, పారా లీగల్ వాలంటీర్ శ్రీ.విక్రమ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షల ఉచిత శిక్షణ

### కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్ .పాండు

- ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్ .పాండు



సంగారెడ్డి జనవరి 24 తెలంగాణ పత్రిక న్యూస్......

సంగారెడ్డి : గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షలకు స్థానిక టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా అడిషనల్ ఆర్.పాండు అన్నారు . శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.శ్రీకాంత్ లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు . ఈ నెల 30 వ తేదీ వరకు దరఖాస్తు లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా లోని డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో స్టడీ సర్కిల్. ఔశీ.ఱఅ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8 న సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా , మెరిట్ ఆదరంగా ఎస్సీలకు 75, బీసీ లకు 15 , ఎస్టీ లకు 10 శాతం సీట్లు కేటాయిస్తారని చెప్పారు ఇందులో ఫిజికల్ హ్యాండీక్యాప్ అభ్యర్థులకు 5, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని చెప్పారు 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు., ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి. వెంకటేశ్వర్లు.జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి. అఖిలేష్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఆత్మవిశ్వాసం మాట్లాడిన నైపుణ్యాలు మాట్లాడే నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

### -ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి , జనవరి 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని లిటిల్ స్కాలర్ స్కూల్?లో ఏర్పాటు చేసిన రేడియో హౌస్?ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రేడియో హౌస్?లోని విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పాల్గొని, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఇలాంటి రేడియో హౌస్ కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. పుస్తకాల చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా అవసరమని, చిన్న వయసులోనే మీడియా పరిజ్ఞానం అలవర్చుకోవడం భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. లిటిల్ స్కాలర్ స్కూల్?లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం యాజమాన్యం, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడి చదవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. చివరిగా విద్యార్థులను ఆయన ఆత్మీయంగా అభినందించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా

# అవగాహన కార్యక్రమం



తెలంగాణ పత్రిక జనవరి 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

24.01.2026 నాడు జిల్లా న్యాయ సేవా సంస్థ మరియు మండల న్యాయ సేవా అథారిటీ (భద్రాచలం) వారి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల (ఖ.+.దీ.ఎ) నందు జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినులను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆడపిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, భద్రత వంటి అంశాలపై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న వివక్షత, బాల్య వివాహాలు, విద్యారాహిత్యం వంటి ప్రధాన సమస్యలను వివరించారు. 2008 సంవత్సరంలో కేంద్ర శిశు సంక్షేమాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రకటించిందని, “బేటి బచావో -- బేటి పడావో” నినాదంతో లింగ వివక్షతను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలియజేశారు. బాలికల విద్యకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తున్నాయని పేర్కొన్నారు. సమాజంలో స్త్రీలు లింగ వివక్షతకు, లైంగిక వేధింపులకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయని, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, 18 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. చదువు అనేది ఒక సాధనం మాత్రమే కాకుండా క్రమశిక్షణకు ఆయుధమని, క్రమశిక్షణతో విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని హితవు పలికారు. మధ్యలో చదువు మానేయకుండా లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. అబ్బాయిలతో పాటు అమ్మాయిలకు కూడా సమాన హక్కులు ఉన్నాయని, సమానత్వం వల్ల గౌరవం, స్వేచ్ఛ లభిస్తుందని వివరించారు. బాలికల విద్య, భద్రత కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పారా లీగల్ వాలంటీర్లు పిలక వెంకటరమణ రెడ్డి, గెరటాపు రమేష్, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంట్రాక్టు కార్మికుల జీతాలపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలి

-కార్మికులతో పెట్టండి మీటింగ్.

-వేతనాలు పెంపు పై స్పష్టమైన హామీ ఇవ్వాలి

-సిఐటియు పట్టణ కన్వీనర్ భూక్య రమేష్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 24



సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నేడు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో విస్తృత సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. 24 , 25 తేదీల్లో భద్రాద్రి జిల్లాలో ఉన్న బొగ్గు గనుల వద్ద పర్యటనకు వస్తున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఈ పర్యటన ఎందుకు చేస్తున్నారో ముందుగా కార్మిక వర్గానికి తెలపాలని సిఐటియు కొత్తగూడెం పట్టణ కన్వీనర్ భూక్య రమేష్ అన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో భూక్య రమేష్ మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధి చెందాలంటే లాభాలు రావాలంటే కాంట్రాక్టు కార్మికుల శ్రమ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదని, నిరంతరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడకుండావేతనాలు పెంచకుండా ఈ పర్యటన ఎందుకు చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులంటే భయమెందుకు అని ప్రశ్నించారు.. సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి వేతనాలు సమస్యల పట్ల స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం, అధికారులు కాంట్రాక్ట్ కార్మికుల జీతాల కోసం చర్చించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. జీతాలు కోసం మాట్లాడాలని డిమాండ్ చేశారు. లేదంటే కిషన్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీవితాలు ఆగమవుతున్న సమయంలో కేంద్రంలో ఉన్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలు వలంబించడం వల్ల, ఫలితంగానే కార్మిక వర్గం అనేక ఇబ్బందులు పాలవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం వస్తున్న సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సమస్యలతో స్వాగతం పలికే విధంగా కిషన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు . 24 25 తేదీల్లో పర్యటన సందర్భంగా కాంట్రాక్టు కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కొత్తగూడెం పట్టణ నాయకులు నందిపాటి రమేష్, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు గూగులోత్ సక్రాం, భాస్కర్, సత్యనారాయణ, రాణి, వెంకటేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు

# చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !

-మొదటి పేజీ **తరువాయి:** గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గుచూపుతున్నారు. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం లోనే వారు చైనాకు ఆహారమైపోతారని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు. అమెరికా భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకంగా మారిందని చెబుతున్న ట్రంప్ అక్కడకు కూడా గోల్డెన్ డోమ్ రక్షణను విస్తరిస్తామని చెబుతున్నారు. అయితే, కెనడా మాత్రం ట్రంప్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తోంది. గోల్డెన్ డోమ్ ప్రతిపాదన తమ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించేలా ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు కూడా కెనడా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

# అన్ని రంగాల్లో రాణించాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఐడీఓసీలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ్మ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 24, తెలంగాణ పత్రిక

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఫ్లెక్సిపై బాలికలను ఉద్దేశించి స్కై ఇస్ ద లిమిట్ అని రాశారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాల్లో వ్యాస రచన, డ్రాయింగ్, స్పీచ్ ఇతర పోటీలు నిర్వహించగా, విద్యార్థులు గీసిన చిత్రాలను పరిశీలించి.. అభినందించారు. విజేతలకు ఇంచార్జి కలెక్టర్ చేతుల మీదుగా డిక్షనరీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. బాలికలు... బాలుర మధ్యలో ఉన్న జనాభా సంఖ్య





అంతరం తగ్గాలని పేర్కొన్నారు. పలువురు మహిళలు ఉన్నత స్థానాల్లో ఉండగా వారి విజయగాథలు వివరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతం నుంచి తన రాజకీయ జీవితం ప్రారంభించి, ఎన్నో ఇబ్బందులను అధిగమించి దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి మేరికోమ్ ఎన్నో కష్టాలను ఎదుర్కొని బాక్సింగ్ లో విశేష ప్రతిభ చూపి ప్రపంచ క్రీడల్లో పథకాలు సాదించారని గుర్తు చేశారు. ఇరా సింఘాల్ 62 శాతం వైకల్యం ఉన్నా 2014 యూపీఎస్సీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంక్



సాధించి, ఐఏఎస్ గా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులు ఉన్నా వారు ఉన్నత స్థానాలకు ఎదిగారని వివరించారు. విద్యార్థినులు సానుకూల దృక్పథంతో మంచి ప్రణాళిక ప్రకారం చదవాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని, వివిధ ఉపాధి కల్పించే వృత్తుల్లో, ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# నేడే రథసప్తమి..దాని విశిష్టత

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి, జనవరి 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రథసప్తమి అంటే ఏమిటి , ఎందుకు ?

రథసప్తమి అంటే సూర్యభగవానుని పూజించే పండగ. మాఘమాస శుక్ల పక్ష సప్తమి నాడు ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకుంటారు. రథసప్తమి మహా తేజం. మన ఆధ్యాత్మిక గ్రంథాల ప్రకారం మొత్తం ద్వాదశ ఆదిత్యులు అనగా పన్నెండుగురు సూర్యులు.

సంవత్సరంలో ఒక్కో నెలకు ఒక్కో సూర్యుడు ప్రాధాన్యత వహిస్తాడు.

1. చైత్ర మాసంలో వచ్చే సూర్యుడి పేరు ‘ధాత’

2. వైశాఖంలో అర్యముడు , 3. జ్యేష్ఠం – మిత్రుడు , 4. ఆషాఢం – వరుణుడు , 5. శ్రావణంలో ఇంద్రుడు , 6. భాద్రపదం – వివస్వంతుడు , 7. ఆశ్వయుజం – త్వష్ట , 8. కార్తీకం – విష్ణువు ,

9. మార్గశిరం – అంశుమంతుడు , 10. పుష్యం – భగుడు , 11. మాఘం – పూషుడు , 12. ఫాల్గుణం – పర్జన్యుడు.

ఆ నెలల్లో సూర్యుడి తీక్షణతను బట్టి ఆ పేర్లు వచ్చాయని చెబుతారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుని కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు. అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు.

పురాణ కథనం ప్రకారం

బాల్యంలో హనుమంతుడు సూర్యుడిని ఎర్రమి తినేపండు అనుకుని తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం హనుమ వెళ్లిన దూరాన్ని యుగ సహస్ర యోజన పరాభాను’అని తులసీదాస్? హనుమాన్? చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే యుగం.. 12000 ఏళ్లు , సహస్రం 1000 , యోజనం 8 మైళ్లు , మైలు 1.6 కిలోమీటర్లు కలిపి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు.ఇది ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్న 14.98 కోట్ల కిలోమీటర్లకు దాదాపు సరిపోతుంది. సూర్యకాంతి ఏడు వర్ణాల కలయిక అని వైజ్ఞానికులు చెబుతుంటే

ఆయన ఏడు గుర్రాలున్న రథం మీద లోక సంచారం చేస్తాడని వేదవాఙ్మయం చెబుతోంది.

ఆ ఏడు గుర్రాల పేర్లు

1. గాయత్రి , 2. త్రిష్టుప్పు , 3. అనుష్టుప్పు , 4. జగతి , 5. పంక్తి , 6. బృహతి , 7. ఉష్ణిక్కు వీటి రూపాలు సప్త వర్ణాలకు సరి పోలుతాయి. రామ రావణ యుద్ధం సమయంలో అలసిపోయిన శ్రీరాముడికి అగస్త్య మహాముని ఆదిత్య హృదయం’ఉపదేశించినట్లు రామాయణంలో ఉంది. ఇందులో 30 శ్లోకాలున్నాయి. వీటి స్మరణ వల్ల శారీరక , మానసిక ఆరోగ్యం బాగుంటుందని చెబుతారు. సూర్యుడి రథానికి ఉన్న ఇరుసు పగలు , రాత్రికి ప్రతీక అని , చక్రాలకున్న ఆరు ఆకులు రుతువులకు , ధ్వజం ధర్మానికి ప్రతీకలని పురాణాల్లో ఉంది. అందుకే సూర్యుడి జన్మదినాన్ని ఆయన పేరుతో కాకుండా రథ సప్తమి అని పిలుస్తారు. ఈ రోజునుండి ఆదిత్యుని శక్తి భూమికి పుష్కలంగా లభిస్తుంది. సర్వదేవతామయుడైన ఆదిత్యుని ఆరాధించడం చేత తేజస్సు , ఐశ్వర్యం , ఆరోగ్యం సమృద్ధిగా లభిస్తాయి. ఈ రోజు సూర్యోదయ స్నానంతో సప్త జన్మల పాపాలు నశించి , రోగము , శోకము వంటి ఇబ్బందులు తొలగుతాయి.

ఈ రోజున స్నానం చేసేటప్పుడు సూర్యనారాయణుని మనసారా ధ్యానించి తలపై జిల్లేడాకులు , రేగాకులు పెట్టుకొని స్నానం చేయాలి అని ధర్మశాస్త్రం చెబుతుంది. జిల్లేడు ఆకునకు అర్కపత్రమని పేరు. సూర్యునికి “అర్కః” అని పేరు. అందువలన సూర్యునికి జిల్లేడు అంటే ఎంతో ఇష్టం. ఏడు జిల్లేడు ఆకులు సప్తాశ్వములకు చిహ్నం మాత్రమే గాక , ఏడు జన్మల్లో చేసిన పాపములను , ఏడు రకములైన వ్యాధులను నశింపజేస్తాయి. ఈ రోజు ఉపవాసముండి సూర్యసంబంధమగు రథోత్సవాది కార్యక్రమములలో కాలక్షేపం చేయాలి. ఇట్లు రథసప్తమీ వ్రతముచే సూర్యభగవానుని అనుగ్రహముచే ఆయురారోగ్యాది సకల సంపదలు పొందుతారని పురాణప్రబోధము. ఈ రోజున స్నానం చేసేటప్పుడు చదువ వలసిన శ్లోకాలు: నమస్తే రుద్ర రూపాయ రసానాం పతయే నమః

అరుణాయ నమస్తేస్తు హరివాస నమోస్తుతే !!

యద్యజ్జన్మ కృతం పాపం మయా జన్మసు సప్తసు !

తన్మే రోగంచ శోకంచ మాకరీ హంతు సప్తమీ !!

ఏతజ్జన్మ కృతం పాపం యజ్జన్మాంత రార్జితమ్ !

మనో వాక్కాయజం యచ్చ జ్ఞాతాజ్ఞాతే చ యే పునః !! ఇతి

సప్త విధం పాపం స్నానాన్మే సప్త సప్తికే !

సప్త వ్యాధి సమాయుక్తం హరమాకరి సప్తమీ !!

పూజ విదానం:-

చందనంతో అష్టదళ పద్మాన్ని లిఖించి , ఒక్కొక్క దళం చొప్పున రవి , భాను , వివస్వత , భాస్కర , సవిత , అర్క , సహస్రకిరణ , సర్వాత్మక – అనే నామాలు గల సూర్యుణ్ణి భావించి పూజించాలి. ఎర్ర చందనం , ఎర్రని పువ్వులతో సూర్యుని అర్చించడం విశిష్టమైనది.

ఆవు పేడతో చేసిన పిడకలను కాల్చి ఈ వేడిలో క్షీరాన్నాన్ని వండి సూర్యునికి నివేదించాలి. ఆ క్షీరాన్నాన్ని చెరుకు ముక్కలతో కలుపుతూ ఉండాలి. దానిని చిక్కుడు ఆకులలో ఉంచి నివేదిస్తారు. చిక్కుడు , జిల్లేడు , రేగు – పత్రాలలో సౌరశక్తి విశేషంగా నిక్షిప్తమై ఉంటుంది. జిల్లేడు , రేగు ,



దూర్వాలు , అక్షతలు , చందనాలు కలిపిన నీటితోగాని , పాలతో గాని , రాగిపాత్ర ద్వారా అర్ఘ్యమివ్వడం మంచిది. మనం చేసే పూజలు , వ్రతాలు అన్ని పుణ్యసంపాదన కొరకే. శివ కేశవులకు ఇరువురికి మాఘమాసం ప్రీతికరమైనది. ఈ నాటి నుండి వేసవి ప్రారంభమైనట్లే ! ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ – ఆరోగ్య ప్రదాతగా శ్రీ సూర్యదేవుని చెప్తారు. ఈ మహా పర్వదినాన ఆ సూర్య భగవానుని భక్తి శ్రద్ధ లతో పూజించి పూర్తి ఆరోగ్యాన్ని , ఐశ్వర్యాన్ని పొందుదాం. చదుకొవలిసిన స్తోత్రాలు ఆదిత్యహృదయం , సూర్య స్తోత్రం , నవగ్రహ స్తోత్రం తప్పక పారాయణ చేయడం సకల శ్రేయోదయకమని గురు వాక్యం. మాఘ శుద్ద షష్టి నాడు నూరిన నువ్వుల ముద్దతో శరీరానికి నలుగు పెట్టుకుని అందుబాటులో ఉన్న నది , చెరువు దగ్గర స్నానం చేయాలి. ఈ రోజు అంటే మాఘ శుద్ధ షష్టి రోజున ఉపవాసం ఉండి సూర్య ఆలయానికి వెళ్ళి పూజ చేయాలి. ఆ మర్నాడు అంటే సప్తమి తిథిన సూర్యోదయానికి ముందే మాఘ స్నానం చేయాలి.

సూర్యుడు మకరంలో ఉండగా వచ్చే ఈ దివ్య సప్తమి నాడు సూర్యుని నమస్కరించి పై శ్లోకాలు చదివి స్నానం చేస్తే సమస్త వ్యాధులు , ఇబ్బందులు తొలగుతాయని శాస్త్రవచనం.

1. ఈ జన్మలో చేసిన
2. గత జన్మలో చేసిన
3. మనస్సుతో
4. మాటతో
5. శరీరంతో
6. తెలిసీ
7. తెలియక చేసిన సప్తవిధాలైన పాపాలను పోగొట్టేశక్తి ఈ రథసప్తమికి ఉన్నది

# సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

-మొదటి పేజీ **తరువాయి:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ’కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్‌ను ఇన్నాళ్లూ నడిపించారని ఆరోపించారు. ’రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే. మా బాగోతం మీరు బయటపెడితే.. మీ బాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. మరో వారం రోజుల తర్వాత సింగరేణి బాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది’ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే. మా బాగోతం మీరు బయటపెడితే.. మీ బాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. మరో వారం రోజుల తర్వాత సింగరేణి బాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది’ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను చేసుకోవాలి

ముధోల్:24జనవరి(తెలంగాణ పత్రిక)



రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను తప్పనిసరిగా చేసుకోవాలని ముధోల్ ఏఈవో సందేశ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తోనే లబ్ధి పొందుతారన్నారు. పీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి ఖచ్చితమన్నారు. దీంతో ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని, రైతులకు సకాలంలో బీమా, సబ్సిడీ రుణాలు అందుతాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఈ ఫార్మా రిజిస్ట్రేషన్ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు మీసేవ, వ్యవసాయ కార్యాలయం ను సంప్రదించాలన్నారు. ఈనెల 31 లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతులు చేసుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీశైలానికి సదాశివపేట భక్తుల పాదయాత్ర



సదాశివపేట, జనవరి 24, (తెలంగాణ పత్రిక)

శ్రీశైలం మల్లన్న స్వామిని మనసారా వేడుకుంటే భక్తుల మనోవాంఛలు తప్పక నెరవేరుతాయని శ్రీనివాస్ గురుస్వామి తెలిపారు. సదాశివపేట పట్టణం నుండి సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలానికి శనివారం నాడు స్థానిక సంగమేశ్వర మందిరం నుండి స్త్రీ-పురుషులు కలసి 15 మంది భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ ఇప్పటివరకు ఆరుసార్లు శబరిమల పాదయాత్ర చేసిన అనుభవం ఉందని, ఒకసారి సైకిల్?పై కూడా వెళ్లానని తెలిపారు. అలాగే భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దర్శనార్థం ఇది తన పదో పాదయాత్ర కాగా, తనతో పాటు మరో 15 మంది భక్తులను ఈ యాత్రకు తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. మల్లన్న స్వామిని స్మరించుకుంటూ పాదయాత్ర చేస్తే ఎలాంటి అలసట ఉండదని, శ్రీశైలానికి వెళ్లి స్వామివారి దర్శనం చేసుకోవడం భక్తులకు తీయని, ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో సుజ్ఞాని, రాజేశ్వరి, కృష్ణచారి, కంసల్య, మంగళం, పుష్ప, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై వాహనాలు నిలుపకుండ అధికారులు చర్యలు చేపట్టాలి

**-ఆత్మకూరు గ్రామస్తులు, స్థానిక ప్రయాణికులు**

ఆత్మకూర్ : జనవరి 24, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలోని 163 జాతీయ రహదారిపై నడిరోడ్డుపైనే కార్లు, టాటా ఏసీ, ట్రాలీ ఆటోలు నిలిపివేయడం వల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మేడారం జాతరకు వెళ్లి వచ్చే భక్తులు సాయంత్రం వేళల్లో పాత బస్టాండ్ సమీపంలోని టీ స్టాళ్ల వద్ద వాహనాలను రోడ్డుపైనే ఆపి టి, వాటర్, మిర్చి బజ్జీలు తింటూ సేద తీరుతుండటంతో రహదారిపై తీవ్ర రద్దీ ఏర్పడుతోంది. పాత బస్టాండ్ మూల మలుపు వద్ద వాహనాలు అడ్డంగా నిలిపివేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు, పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ పక్కనే ఉండడంతో ప్రయాణికులు బస్సుల కోసం రోడ్డుపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, బస్సులు ఆగేందుకు స్థలం లేక ప్రయాణికులను తీసుకోకుండా వెళ్లిపోతున్నాయని గ్రామస్తులు తెలిపారు. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అలాగే మండలంలోని గుడేప్పాడు సెంటర్ వద్ద భూపాలపల్లి, హనుమకొండ, ములుగు నాలుగు వైపుల నుంచి వాహనాలు రావడంతో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోందని పేర్కొన్నారు.



మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుండటంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక అధికారులు స్పందించి మేడారం వెళ్లే వాహనదారులకు పలు సూచనలు చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ,జనవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రానున్న రంజాన్ పండుగ ఏర్పాట్లపై శనివారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులు , ముస్లిం సోదరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రంజాన్ పండుగను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ రానున్న రంజాన్ పండుగను ప్రశాంతంగా, సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని, ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారుల శాంతి కమిటీలు నిర్వహించి మసీదులు, ఈద్గాల వద్ద తగిన సౌకర్యాలు కల్పించాలని, భద్రత పర్యవేక్షించాలని, శాంతిభద్రతల దృష్ట్యా రంజాన్ ప్రార్థనలు (నమాజ్), ఇఫ్తార్ విందులు సజావుగా సాగేలా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చర్యలు తీసుకోవాలని, మసీదుల వద్ద విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం




మెరుగుపరచాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ మాసంలో నిబంధనల ప్రకారం ఏర్పాట్లు, ఇఫ్తార్ విందుల నిర్వహణకు మత పెద్దల సహకారం ,రంజాన్ మాసంలో షాపులు, వ్యాపార సముదాయాలు 24 గంటలు తెరిచి ఉంచేందుకు , రంజాన్ నెలంతా ఆధ్యాత్మిక చైతన్యం, క్రమశిక్షణతో కూడిన దీక్షలతో ముస్లిం సోదరీ సోదరులు ఉపవాసాలు పాటిస్తారని ఈ సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణం లో శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవోవీణ, మత పెద్దలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

**-మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ సత్తా చాటాలి**

పెద్దపల్లి, ప్రతినిధి, జనవరి 24 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసి,బి ఆర్ ఎస్ సత్తా చాటాలని పెద్దపల్లి,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 2 ఏండ్లలో ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమయ్యారని, పార్టీ కార్యకర్తలు ఆయా వార్డులలో ప్రజలకు కాంగ్రెస్ వైఫల్యాలను వివరించి బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రజల సమస్యలు, ఎన్నికల వ్యూహాలు చర్చించారు.గెలుపు మార్గాల్లో ముందుకు సాగాలని నిర్దేశించారు.పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసి, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించే విధంగా కృషి చేయాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు.స్థానికంగా పార్టీని విస్తరించి క్యాడర్ ను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. గత 10 ఏండ్ల లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ హామీలైన మహిళలకు



రూ.2500, గ్యాస్ సబ్సిడీ, తులం బంగారం, రుణమాఫీ ,రైతు భరోసా, కూలీలకు ఆత్మీయ భరోసా అమలు కావడం లేదని, హామీల అమలు పై ప్రజలకు క్షుణ్ణంగా వివరించి ప్రజలను చైతన్య పరుచాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు.ఈ సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు గుణపతి, మాజీ పి ఏ సీ ఎస్ ఛైర్మన్ సందీప్ రావు, బిఆర్ఎస్ నాయకులు సూర శ్యాం, మాజీ కౌన్సిలర్లు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, పెద్ది వెంకటేష్, రాజమల్లు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కృషి ఫలితంగానే చర్చిలకు నిధులు.

**-144 చర్చీలకు రూ.53 లక్షల పంపిణీ**

**-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 24 తెలంగాణ పత్రిక

సీఎం రేవంత్ రెడ్డి కృషి ఫలితంగానే క్రిస్మస్ వేడుకలకు చర్చిలకు నిధులు మంజూరు అయ్యాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు ఉప్పల్ నియోజకవర్గంలో 144 చర్చిలకు రూ.53 లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు ఉప్పల్ లో శనివారం నియోజకవర్గంలోని చర్చిలకు సంబంధించిన ప్రతినిధులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారునియోజకవర్గంలోని 14 చర్చిలకు రూ.లక్ష చొప్పున మరో 130 చర్చి లకు రూ.30 వేల చొప్పున నిధులు మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలోఎ హెజ్కేయిల్ సద్గుణ రావు త్రిమూర్తులు ప్రభాకర్ ఆగం రెడ్డి సల్లా ప్రభాకర్ రెడ్డి లూథర్ పుష్ప రాజు వరప్రసాద్ రావు మనోహర్ పాస్టర్ పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

**-ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బీర్బల్ తండాలో 'జాతీయ బాలికా దినోత్సవం' పురస్కరించుకొని, బాలికలచే పాఠశాల నిర్వహణ "స్వయం పరిపాలన దినోత్సవం" కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వినూత్న కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినులు మండల విద్యాశాఖ అధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి, పాఠశాల పాలనను అద్భుతంగా నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుండెంగ ఎంపీయూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రాజు మాట్లాడుతూ.. విద్యార్థినులు తమలో ఉన్న నాయకత్వ లక్షణాలను వెలికితీయాలని కోరారు. బాలికలు చదువుతో పాటు అన్ని రంగాల్లో, ఇతర సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన ఆకాంక్షిస్తూ విద్యార్థులను దీవించారు. ?అతిథులుగా హాజరైన నీలం రమేష్, సదిరం అనిల్ కుమార్ కూడా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నీలం రమేష్ మాట్లాడుతూ, "నేటి బాలికలే రేపటి దేశ పౌరులని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు బాధ్యతలపై అవగాహన పెరుగుతుందని" పేర్కొన్నారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ, "ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, నాణ్యమైన విద్య ద్వారానే సమాజంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని" తెలిపారు. ?పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోనబోయిన రవిచంద్ర మాట్లాడుతూ, "బాలికా సాధికారతను ప్రోత్సహించడమే మా లక్ష్యమని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన తీరు చాలా గర్వకారణంగా ఉందని" అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఇటువంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం. రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలో శనివారం రోజున, మహబూబాబాద్ జిల్లా శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు, మదనాపురం గ్రామం బీర్బల్ తండ మాలోతు బిచ్చు నాయక్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, మదనాపురం గ్రామ సర్పంచ్ బోడ పద్మ సక్రు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల యాదవరెడ్డి, లింగాల పురుషోత్తం రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడిదల సంజయ్ కుమార్, ముక్క వెంకన్న గౌడ్, మామిండ్ల అశోక్ గౌడ్, జర్పుల శ్రీనివాస్, మాలోతు మోహన్, మునికుంట్ల యాకయ్య, మామిండ్ల రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవానికి ఫిట్ ఇండియా సైక్లింగ్ డ్రైవ్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 24: (తెలంగాణ పత్రిక)**

జాతీయ ఓటర్ల దినోత్సవం (జనవరి 25, 2026)ను పురస్కరించుకుని జిల్లాలో కొత్త ఓటర్లకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఫిట్ ఇండియా సైక్లింగ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు.దఈ సైక్లింగ్ డ్రైవ్ ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి ప్రారంభమయ్యే ఈ సైక్లింగ్ ర్యాలీ రైల్వే స్టేషన్ వద్ద ముగుస్తుందని వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను యువతకు, ముఖ్యంగా కొత్త ఓటర్లకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని సైక్లిస్టులు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా ప్రజాసంబంధాల అధికారి (డీపీఆర్ఓ)కి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు

## పాలకుర్తి రమేష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 24 తెలంగాణ పత్రిక**

ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి రమేష్ అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహానికి వారి నివాసంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మండల రాధాకృష్ణ బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి పూలమాల వేసి వారికి నివాళులర్పించడం జరిగిందిదపాలకుర్తి రమేష్ మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు

## తెలంగాణ బేసిక్యాంపస్ లో స్వదేశీ 2కె రన్

**-స్వదేశీ వస్తువుల వినియోగం వల్ల దేశం సురక్షితంగా ఉంటుంది**
**-డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్**



**కామారెడ్డి, జనవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో యువజన వారోత్సవాల్లో భాగంగా స్వదేశీ 2 కె రన్ ను ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ అంజయ్య , డాక్టర్ హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ దేశం సురక్షితంగా ఉండాలంటే యువత శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా దృఢంగా ఉండాలన్నారు. మన జీవితంలో వాకింగ్ , యోగ భాగం కావాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజయ్య స్వదేశీ భావన అనేది మన జీవితంలో భాగం కావాలన్నారు. 2 కెరన్ సమన్వయకర్త డాక్టర్ ఎస్ నారాయణ గుప్తా మాట్లాడుతూ మనం వాడే వస్తువులు వ్యాపారాలలో స్థానిక స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల స్వాలంబన గా దశగా తీర్చిదిద్ద పడుతుందని , యువతకు నూతన ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు ప్రతి ఇల్లు స్వదేశీ, ప్రతి యువకుడు స్వదేశీ భావనను కలిగి ఉండి విదేశీ ఉత్పత్తులకు బదులు స్వదేశీ ఉత్పత్తులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డాక్టర్ జి సునీత, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ సబిత, డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ నాగరాజు, ఏ పి ఆర్ ఓ డాక్టర్ సరిత, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నిరంజన్, శ్రీకాంత్, డాక్టర్ పోతన్న, డాక్టర్ సునీల్, డాక్టర్ కనకయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను కన్నా తల్లులను అభినందించిన కలెక్టర్

**కామారెడ్డి, జనవరి 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

నేషనల్ గర్ల్ చైల్డ్ సందర్భంగా భేటీ జన్మోనోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా మహిళా సాధికారత కేంద్రం, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆడపిల్లలకు జన్మనిచ్చిన కుటుంబాలకు ఇన్ఫాంట్ బేబీ కిట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఎంతో అదృష్టవంతులని అభినందించారు. నేటి సమాజంలో ఆడపిల్లలు విద్య, క్రీడలు, ఉద్యోగ రంగాల్లో గొప్ప స్థాయిల్లో రాణిస్తున్నారని తెలిపారు. గర్ల్ చైల్డ్ ఎంపవర్?మెంట్?లో భాగంగా డిజిటల్ ఎడ్యుకేషన్, కెరీర్ భద్రత అంశాలపై తల్లిదండ్రులు ప్రతి దశలో పిల్లలకు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రమీల మాట్లాడుతూ, మహిళా సాధికారత కేంద్రం ద్వారా జిల్లాలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు, మహిళలకు అందిస్తున్న వివిధ ఉపాధి శిక్షణ కోర్సుల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, ఆర్డీవో వీణ, హాస్పిటల్స్ సూపరిండెంట్ అరుణ్ భాస్కర్ రావు, మహిళా సాధికారత సిబ్బంది శారద,



తులసి, సౌందర్య, అరుణ్ కుమార్ స్వామి, హాస్పిటల్స్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, గైనకాలజీ విభాగం డాక్టర్ రేఖ, హెడ్ నర్స్ సోనియా ప్రసన్న, నర్సులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ, బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం

**కథలాపూర్ తెలంగాణ పత్రిక జనవరి 24**

భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) ద్వారా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు మహిళా స్వశక్తి భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి 10లక్షలు 11సంఘాలకు గాను 1 కోటి 10 లక్షలు మంజూరు చేపించినందున ఈరోజు మండల కేంద్రంలో ప్రధాన మంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోదీ మరియు బండి సంజయ్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇవి పూర్తిగా కేంద్ర నిదులైనప్పటికి కాంగ్రెస్ మీూా గారు మేము తీసుకోచ్చాము అనడం హాస్యాస్పదం అని అన్నారు. అలాగే స్థానిక నాయకులు కూడా మేము తీసుకోచ్చాము అని చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు మీరు మండలానికి రాష్ట్ర నిధులు ఎం తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేసారు కేంద్ర నిధులను కూడా మీ కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటూ సొమ్ము ఒకరిది,సోకు ఇంకొకరిది అనే విదంగా మీరు వ్యవహారిస్తున్నారని వారు



మండిపడ్డారు ఇప్పటికైనా ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు చేయొద్దని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, నరెడ్ల రవి, ఆరే శివ, సర్పంచ్ చిందం సుధాకర్, సీనియర్ నాయకులు పిడుగు ఆనంద్, దేశవేణి, సునీల్ రెడ్డి, దండిక లింగం,కంటే రాజం, కల్లెడ ప్రసాద్, దయ్య లక్ష్మి నర్సయ్య, చిర్ణం రాజారెడ్డి, కాసోజీ ప్రతాప్, వినోద్, శ్రీకర్, నవీన్, శ్రీను, కిషోర్, రాజేష్, శ్రీకాంత్, మహేందర్, సాయికిరణ్, నర్సయ్య, శేఖర్, సాయి పాల్గొన్నారు

## వివిధ కుల సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు ఎకరం 1/2 భూమి కేటాయించి 50 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)24/01/26**

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు అంజి ఉపాధ్యక్షుడు నరసింహ మరియు సంఘం సభ్యులు గద్వాల జిల్లా కేంద్రంలో వ్యాపారం సంస్థలు వివిధ వృత్తిలలో ఉన్నవారికి మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ వివిధ కుల సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులకు అందజేయడం జరిగినది. అన్ని వర్గాల అసోసియేషన్ వారికి ప్రతి ఒక్కరికి సమావేశాలు నిర్వహించు కోవడానికి కమిటీ హాల్ కోసం ఎకరం 1/2 గద్వాల రింగ్ రోడ్డు సమీపంలో కేటాయించడం జరిగింది. అన్ని సంఘాలకు ప్రభుత్వ నుంచి కమ్యూనిటీ హాల్ నిర్మాణాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారికి గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు



తెలియజేశారు గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు అంజి, ఉపాధ్యక్షుడు నరసింహ మరియు సంగం సభ్యులు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు మరియు ఏజెంట్లు వ్యాపారవేత్తలు విజయభాస్కర్, ప్రకాష్, రాములు, తెలంగాణ నాగరాజ్, రాజు, బాలరంగడు, రాజు తదితరులు ఉన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 అమలుపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్





**కామారెడ్డి , జనవరి 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

సమీకృత జిల్లా అధికారుల సముదాయం కామారెడ్డిలో జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వన్, ఐఏఎస్ అధ్యక్షతన శనివారం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -- 2010 అమలుపై ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు డాక్టర్లతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -- 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై ఫైన్, పెనాల్టీలు విధిస్తూ నోటీసులు జారీ చేయాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. అలాగే అన్‌రిజిస్టర్డ్ ఆసుపత్రుల నివేదికలను డీఆర్ఏ కమిటీకి సమర్పించి, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ ఆమోదం మేరకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఆసుపత్రికి వచ్చిన రోగుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, రోగులకు సరైన చికిత్స అందించాలని సూచించారు. రోగుల నుంచి వసూలు చేసే ఫీజులు రిజిస్ట్రేషన్ సమయంలో డీఆర్ఏ కమిటీకి సమర్పించిన ప్రైస్ లిస్ట్ , ప్రొసీజర్?ల ప్రకారమే వసూలు చేయాలని ఆదేశించారు. అనుమతి పొందిన ఆసుపత్రుల్లో డాక్టర్లు లేదా సిబ్బంది మార్పులు జరిగితే వాటిని తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి తెలియజేయాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో డాక్టర్లకు ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలని, ఫీజుల విషయంలో స్పష్టత పాటించాలని సూచించారు. డాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే ఐఎంఏ అసోసియేషన్ ద్వారా జిల్లా కలెక్టర్?కు ప్రతినిధిత్వం అందించవచ్చని తెలిపారు. డీఎంహెచ్ఓ డాక్టర్ విద్యా మేడం మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -- 2010 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులపై రూ. 50,000 నుండి రూ. 5 లక్షల వరకు జరిమానా విధించడంతో పాటు, అవసరమైతే సీజ్ చేయడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతినెల డీఎంహెచ్ఓ కార్యాలయానికి స్కానింగ్ రిపోర్టులు, సి-సెక్షన్ రిపోర్టులు, అబార్షన్ రిపోర్టులు తదితర అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు, తామే రిపోర్టర్లమని చెప్పుకొని పత్రికలు, యూట్యూబ్ చానళ్ల పేరుతో కొందరు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఏ ఆసుపత్రికి సంబంధించిన విషయాలు ప్రచురించే ముందు ఆసుపత్రి యాజమాన్యం లేదా డాక్టర్ల వివరణ తీసుకున్న తర్వాతే ప్రచురించాలని కోరారు. ఈ సమావేశంలో శిరీష (పీఓ--డీఆర్ఏ), డాక్టర్ వెంకట్ స్వామి, డెమో వేణుగోపాల్, చలపతి (హెచ్?ఓ) తదితర అధికారులు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు డాక్టర్లు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ పోలీస్ హత్యకు నిరసనగా బిఆర్ఎస్ ర్యాలీ




**-మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి**

కోదాడ : జనవరి 24 (తెలంగాణ పత్రిక )

దళిత యువకుడు కర్ల రాజేష్ పోలీస్ హత్యకు నిరసనగా శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన శాంతియుత ర్యాలీలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి మరియు రాజేశ్ తల్లి కర్ల లలితమ్మ తో కలిసి ముఖ్య అతిథులుగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ .కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ పోలీస్ హత్య జరిగి 60 రోజులు గడుస్తున్నా, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కనీసం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, వారిని కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు. టూరిస్టులుగా మారిన ఉత్తమ్ దంపతుల పాలనలో కోదాడలో షాడో ఎమ్మెల్యేల రాజ్యం, మాఫియా పాలన నడుస్తోందని ఆరోపించారు. పోలీసులకు అడ్డు అదుపు లేకుండా, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుపొందడంతో జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం, ఆస్తి నష్టం కలిగించడం, దిమ్మెలు పగలగొట్టడం వంటి ఘటనలకు పాల్పడుతున్నా, పోలీసులు చూస్తూ ఊరుకుంటున్నారే తప్ప ఇప్పటివరకు ఒక్క చర్య కూడా తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కోదాడ పట్టణ సీఐ శివశంకర్ వ్యవహార శైలి పూర్తిగా రౌడీకి కాకి చొక్కా తొడిగినలా ఉందని మండిపడ్డారు. ఆయన గత చరిత్ర మొత్తం అవినీతిమయమైందని, కోదాడలో కూడా ఇసుక, మద్యం, మట్టి మాఫియాలతో ప్రత్యక్షంగా సంబంధాలు పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను ఇక సహించేది లేదని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే ముందుముందు తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. కేవలం లక్ష రూపాయల చెక్కు విషయంలో కర్ల రాజేష్‌ను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, అతని హత్యకు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి ప్రత్యక్ష కారణమై ఉన్నా ఇప్పటివరకు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రాజేష్ మరణంలో విచారణ నుంచి పోస్టుమార్టం వరకు మొత్తం వ్యవస్థ పారదర్శకంగా లేదని స్పష్టం చేశారు.ఈ విషయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అనేక ఆధారాలు ప్రజల ముందు, ప్రభుత్వ ముందు ఉంచినా చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, స్థానిక ప్రజాప్రతినిధులైన ఉత్తమ్ దంపతులు తమ అధికారాన్ని ఉపయోగించి బాధ్యులను ఎలా వెనకేసుకొస్తున్నారో స్పష్టంగా అర్థమవుతోందన్నారు. రాజేష్ మరణంతో వృద్ధాప్యంలో ఉన్న అతని తల్లి అనుభవిస్తున్న కడుపుకోతకు కారణమైన ఉత్తమ్ దంపతులు సరైన సమయంలో తగిన శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అధికారుల ఉద్యోగాలకు భద్రత ఉంది గానీ, సామాన్య ప్రజల ప్రాణాలకు భద్రత లేదని తీవ్రంగా విమర్శించారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజకీయంగా తనను ఎదుర్కోలేక తనపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేసినా ప్రజల మద్దతుతో వెనకడుగు వేయకుండా పోరాడుతున్నానని తెలిపారు. ఇవన్నీ ఫలించకపోవడంతో అమాయకుల ప్రాణాలు తీసే విధంగా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. గతంలో తాను అధికారంలో ఉండి ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో పోలీసులతో ఎలాంటి మర్యాదతో, బాధ్యతాయుతంగా వ్యవహరించేవాడినో ఇప్పటికీ విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులకు బాగా తెలుసని అలాగే ప్రస్తుతం ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అర్ధరాత్రి వేళల్లో పోలీసులతో ఏ విధంగా మాట్లాడుతారో కూడా ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని పోలీస్ శాఖను కోరారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారి అనుచరులు చేసిన దాడులను పోలీస్ యంత్రాంగం పట్టించుకోకున్నా తాము కూడా ఓపికతో భరించామని, కానీ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు జరుగుతూ పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తే పరిస్థితులు చేయి దాటుతాయని అటువంటి సందర్భంలో దాడులకు ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు. రాజేశ్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు మరియు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## కామారెడ్డి అభివృద్ధియే నా ధ్యేయం

# రూ. 65.80 కోట్లతో అమృత్ 2.0 పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన

కామారెడ్డి ,జనవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద రూ. 65 కోట్ల 80 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. తాగునీటి సౌకర్యం కోసం భారీ కేటాయింపులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు నాలుగు నూతన భారీ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇస్లాంపుర కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) లిటిల్ స్కాలర్ స్కూల్ ప్రాంతం: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.03 కోట్లు) గ్రీన్ సిటీ కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) డ్రైవర్స్ కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) వీటితో పాటు పట్టణంలోని వికాస్ నగర్ లింగాపూర్ వార్డులలో




సిసి రోడ్ల నిర్మాణ పనులను కూడా ఆయన ప్రారంభించారు. అభివృద్ధే చరిత్రలో నిలుస్తుంది: షబ్బీర్ అలీ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి.. మనుషులు కూడా శాశ్వతం కాదు. కానీ మనం చేసే అభివృద్ధి పనులు మాత్రమే కలకాలం నిలిచిపోతాయి. ప్రజల అవసరాలను గుర్తించి పని చేసినప్పుడే మన పేరు చరిత్ర పుటల్లో నిలుస్తుంది. రాజకీయం అనేది నీతిగా, నిజాయితీగా ఉండాలని, ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకోవడమే అసలైన విజయమని ఆయన పేర్కొన్నారు. నేను ఎప్పుడూ కుల మత రాజకీయాలకు దూరంగా ఉంటాను. అభివృద్ధి విషయంలో వివక్షకు తావు లేదు. అందరికీ సమానమైన ఫలాలు అందాలన్నదే నా ఆకాంక్ష" అని స్పష్టం చేశారు. అభివృద్ధే నా గుర్తింపు: కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, కేవలం మాటలతో కాకుండా పనులతోనే ప్రజల మెప్పు పొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# బోధన్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులశ్రీకారం చుట్టనున్న ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి

తెలంగాణ పత్రిక.బోధన్ మండలం.జనవరి 24 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నేడు ఆదివారం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా పేర్కొన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని నీటి పారుదల శాఖ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని పాండు ఫారంలో సుమారు 22కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన మైనారిటీ రెసిడెన్సియల్ పాఠశాల భవనాన్ని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా నేడు ఆదివారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. యూఐడిఎఫ్ నిధులు 18.70లక్షల రూపాయలతో పట్టణంలోని ఆయా వార్డులలో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డులు, డ్రైనేజీలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. 50కోట్ల రూపాయలతో నిర్మించనున్న మూడు వాటర్ ట్యాంకుల పనులు ప్రారంభించనున్నారని తెలిపారు. నూతన మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారు 10కోట్ల రూపాయలు, ఉర్దూఘర్ నిర్మాణానికి 60లక్షల రూపాయల నిధులు ప్రభుత్వ సలహాదారు కేటాయించినట్లు పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తూము శరత్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకులు ఆదినారాయణ, హరికాంత్ చారి, రాములు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్లపంపిణీ నీపరిశీలించిన మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్

కామారెడ్డి ,జనవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో శనివారం పెన్షన్ పంపిణీ ప్రక్రియను మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్ పరిశీలించారు. ఏడుగురు సిబ్బందితో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. దోమకొండలో 3258 పింఛన్లు వివిధ గ్రామాలలో 7245 మండలం మొత్తం కలిపి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్టార్ సురేష్ కు, గడి కోట ట్రస్ట్ చైర్మన్ బాబ్జి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెన్షన్ ప్రక్రియను కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించిన రవాణా శాఖ అధికారులు



కామారెడ్డి ,జనవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని కామారెడ్డి పట్టణంలోని విద్యానికేతన్ పాఠశాలలో రహదారి భద్రత ఇతివృత్తంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో వివిధ విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రహదారి భద్రతకు సంబంధించిన తమ పరిజ్ఞానాన్ని పరీక్షించుకున్నారు. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు కె. ఉదయ్ కుమార్, శ్రవణ్ మరియు స్నిగ్ధ మాట్లాడుతూ, విద్యార్థులు రహదారి భద్రతపై ప్రదర్శించిన అవగాహన, ప్రతిభ అభినందనీయమని పేర్కొన్నారు. క్విజ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు రోజున ఉన్నతాధికారుల చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యానికి జిల్లా రవాణా శాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 24




మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు విద్యా శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని జగిత్యాల జిల్లాలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో, సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో, భవానీనగర్ జగిత్యాలలో ,కే జి బి వి రాయికల్, కథలాపూర్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ బాలికలు సమాజం లో అందరితో సమానంగా ఉండాలి అన్నారు.బాలికలకు తమ శక్తి తమకు తెలియదని, తమ శక్తిని తెలుసుకుని ముందడుగు వేయాలన్నారు.జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యా దానికి బలాన్ని చేకూరుస్తుంది అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటకం,పాటలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. బాలికల పై అఘాయిత్యాలు, వారి గాజుల పై చిత్ర లేఖనం, పాటల ద్వారా తెలియజేశారు. బాలికల అభివృద్ధి కొరకు భేటీ బచావో భేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు , జిల్లా సంక్షేమ అధికారి కే రాజ్ కుమార్ జిల్లా విద్యా అధికారి రాము, బాలల రక్షణ అధికారి హరీశ్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కొండయ్య, పీవో సురేష్ జెండర్ స్పెషలిస్ట్ లు స్వప్న గౌతమి ఇతర అధికారులు పాల్గొన్నారు

## నకిలీ నోట్ల కేసులో మరొకరిపై పీడీ యాక్ట్ నమోదు

**-కామారెడ్డి సీఐ నరహరి**

కామారెడ్డి , జనవరి 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన నకిలీ నోట్ల కేసులో ఇప్పటి వరకు 14 మంది వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపించగా వారిలో 9 మందిపై పీడియాక్టు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నరహరి తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పదో వ్యక్తి చత్రం ఆదిత్య పై పీడీ యాక్టు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు జిల్లా పీడీ సెల్ ఇంచార్జ్ నర్సింలుతో కలిసి నిజామాబాద్ జైలులో నిందితునికి పీడీ యాక్ట్ కాపీలు అందజేసినట్లు వివరించారు.

## కస్తాల లో సిపిఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చండూరు తెలంగాణ పత్రిక జనవరి 24**



చండూరు మండలం కస్తాల గ్రామంలో నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ సౌజన్యంతో కస్తాల సర్పంచ్ లేదన్న సత్యం ఆధ్వర్యంలో శనివారం కస్తాల లోని రామాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కామినేని ఆసుపత్రి వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచిత మందులను సర్పంచ్ లేదన్న సత్యం అందజేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తాల ఉప సర్పంచ్ కట్ట స్వర్ణ నరసింహ ముదిరాజ్, మండల కార్యవర్గ సభ్యుడు గంట రమేష్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట యాదగిరి మరియు పార్టీ సభ్యులు అంతేకాకుండా వార్డ్ మెంబర్లు సిపిఐ గ్రామ కార్యదర్శి జోగు రమేష్ ముదిరాజ్, కామినేని ఆసుపత్రి వైద్యులు సిబ్బంది గ్రామ ప్రజలు అధిక సంఖ్యలు పాల్గొన్నారు. 200 మంది రోగులకు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది, వైద్య సేవలందించారు. కంటి ఆపరేషన్, ఇతర ఆపరేషన్ల కోసం మంగళవారం ఆస్పత్రి బస్సు ద్వారా తరలించి కామినేని ఆసుపత్రులు శాస్త్ర చికిత్సలు చేస్తామని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.ద

## చింతలగట్టు సమ్మక్క సారలమ్మ జాతరకు
# మంత్రి సీతక్క కు ఆహ్వానం



**పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం:-జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వట్టి వాగు చింతల గట్టు శ్రీశ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్శించాలని ఆహ్వానం పలుకుతూ... ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కు, పూజారుల సంఘం అధ్యక్షుడు దారం సిద్ధు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, వెంగంపేట గ్రామ ఉప సర్పంచ్ కట్ల భవానీ విష్ణు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు హెచ్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో
## విద్యార్థులకు యూనిఫామ్ లు పంపిణీ



**తెలంగాణ పత్రిక జనవరి 24. బోధన్ మండలం:**

బెల్లాల్ గ్రామంలో శనివారం రోజున సర్పంచ్ రమావత్ రాజు చేతుల మీదుగా అంగన్?వాడీ కేంద్రంలోని చిన్నారి విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్?లను పంపిణీ చేయడం అభినందనీయం. గ్రామీణ స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంచడానికి మరియు అంగన్?వాడీ పిల్లలను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ రాజు ఉపసర్పంచ్ అన్నపూర్ణ గౌడ్ వార్డ్ మెంబర్ సంక భాయ్ సతీష్ రూప్సింగ్, మల్లేష్, సంగీత కవిత ప్రసాద్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గోపి లక్ష్మి , కార్యదర్శి గంగాధర్ స్కూల్ టీచర్స్ శిరీష చంద్రకళ సాయమ్మ కారు భారీ లింగం ఆయమ్మ లక్ష్మీ ప్రతిభ తదితరులు పాల్గొన్నారు

## యువకులకు ఉద్యోగాలు కల్పించడమే టాస్క్ లక్ష్యం

**-టాస్క్ సి.ఇ.ఓ. శ్రీకాంత్ సిన్హా, సీ.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక (ప్రతినిధి) జనవరి 24**

తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు దాదాపు 200 మంది ఈడబ్ల్యూఎస్ కేటగిరి విద్యార్థులకు టెక్నికల్ మరియు సాఫ్ట్ స్కిల్ విభాగాలలో శిక్షణ తరగతులు నిర్వహణ తర్వాత ప్రముఖ యు.బి.యస్ కంపెనీ వారు నిర్వహించిన ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా నైపుణ్యం కల్గిన 41 మంది విద్యార్థులు ఆరు లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగ అవకాశం కల్పించినట్లు,టాస్క్ కార్యాలయంలో సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా, సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాల అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులు తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు





**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**-64 మంది రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ**

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 24 తెలంగాణ పత్రిక**

ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని.. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని.. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు. కృత్రిమ మేధస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా 64 మంది రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీతో 27 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిమల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి మనోహర, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నాచారంలో థీమ్ పార్కు ఏర్పాటుకు కృషి

**-నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్**

**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 24 తెలంగాణ పత్రిక**





నాచారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు పక్కన ఇందిరానగర్ వైపు లక్ష్మీ స్టాచ్ కంపెనీ బౌండరీకి అనుకొని ఉన్న బఫర్ జోన్?లో డివిజన్ ప్రజల కోసం థీమ్ పార్క్ ఏర్పాటు చేయాలని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కోరారు ఈ మేరకు ఎమ్మెల్యే ఆదేశాలతో నేడు సంబంధిత అన్ని విభాగాల అధికారులతో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు ఈ పరిశీలనలో నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానందం ఉప్పల్ జోన్ టౌన్ ప్లానింగ్ సిపి కృష్ణమోహన్ ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు కార్పొరేటర్ ఈ స్థలం గురించి వివరిస్తూ గతంలో ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వచ్చే వర్షం నీరు మురుగునీరు సుమారు రెండు ఎకరాల స్థలంలో కుంటగా ఏర్పడి నీళ్లు నిలిచి ఉండేదని ఈ సమస్యను రూ.2.5 కోట్లతో డ్రైనేజీ నిర్మించి పరిష్కరించామనితెలియజేశారు ప్రస్తుతం స్థలంలో నీళ్లు నిలవకుండా ఖాళీగా ఉండడంతో కబ్జా ప్రయత్నాలు జరగకుండా వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల అవసరాల దృష్ట్యా థీమ్ పార్క్ లేదా హిందువులకు, ముస్లింలకు క్రిస్టియన్లు స్మశాన వాటికలలు ఏర్పాటు చేయాలని కోరారు అధికారులు పరిశీలన అనంతరం త్వరలో ఫెన్సింగ్ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ ఏ ఈ ఆంజనేయులు, డీ ఈ ఉమామహేశ్వరి రెవెన్యూ ఇండస్ట్రియల్ ఏ ఈ భరత్ రెడ్డి మేనేజర్ విజయ్ అధికారులు, సిబ్బంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోండి
# బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్

**-ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు వాహనాలు ఆర్టీవో అధికారి సీజ్ చేయాలి.**

**తెలంగాణ పత్రిక జనవరి 24. బోధన్ మండలం:**

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రోజున. విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డి. నాగరాజ్ నాయకులు యన్. బాల్ రాజ్, తల్లారే సంజయ్, మావురం పత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. సందర్భంగా విద్యార్థుల సంఘ నాయకులు మాట్లాడుతూ లు మాట్లాడుతు స్థానిక పట్టణం మరియు డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే యాజమాన్యలు పరిష్కరించాలి, ప్రతి విద్యాసంస్థలో విద్యార్థులకు సరిపడా మౌలిక సౌకర్యాలు కల్పించాలి. అధిక ఫీజుల దోపిడీని ఆపివేయాలి. వచ్చే మర్చి 10 పరీక్షల్లో ర్యాంకులే లక్ష్యంగా పెట్టుకొని,మాస్ కాపింగ్ జరుపకుండా చూడాలి. నిజాయితీగా కష్టపడి చదివి పరీక్షల్లో పోటీపడే విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డు పడకుండా ఉండాలి. ఒకవేళ మాస్ కాపింగ్ కు ఏ విద్యాసంస్థ అయిన పాల్పడితే విద్యార్థి సంఘాలుగా ఊరుకోబోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. అదేవిధంగా సాయి ప్రసన్న హైస్కూల్ వ్యాన్ ప్రమాదనికి గురవ్వడం లాంటి చర్యలు ఇకపై జరగకుండా ప్రైవేట్ యాజమాన్యాలు



బాధ్యతయుతంగా వ్యవహారించాలి, ఫిట్నెస్ లేని స్కూల్ బస్సు లను, వ్యాన్ లను, టాటా ప్యాసింజర్ ఆటోలలో స్కూల్స్ కి విద్యార్థులను తరలించకూడదని, ఈ సమస్యపై ఆర్టీవో అధికారి వెంటనే ఆయా విద్యాసంస్థల్లో కండిషన్ లేని వాహనాలను సిజ్ చేయాలి. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకోవడం కోసం సమాచార హక్కు చట్టం కమిషనర్ రాష్ట్ర కార్యాలయానికి త్వరలో హైదరాబాద్ కి వెళ్లి కమిషనర్ గారిని కలవబోతున్నాం. బోధన్ పట్టణం మరియు డివిజన్ స్థాయి విద్యాసంస్థల వివరాలు పరిపూర్ణంగా ఇవ్వాలని విద్యార్థి సంఘాల బోధన్ జేఏసీ నుండి కమిషనర్ గారిని కోరడం జరుగుతుందని ఆ తరువాత తదుపరి కార్యాచరణ జేఏసీ గా ప్రకటించి, విద్యాసంస్థల్లో పని చేస్తున్నా ప్రతి ఎంప్లాయ్ కి ్రాఖీ మరియు హెల్త్ కార్డ్స్ విషయాలపై, తరగతుల నిర్వహణ మరియు వాహనాల రినివల్స్ వంటి అనేక సమస్యలపై పోరాడుతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు రాజు, గంగా ప్రసాద్, ఉదయ్, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పదోన్నతులు బాధ్యతలను పెంచుతాయి - కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి, జనవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



పోలీసుశాఖలోపదోన్నతులుబాధ్యతనుపెంచుతాయని, రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఏఎస్సైగా పదోన్నతి పొందిన డి.దేవరాజు ఎస్పీని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి చిహ్నాలను అలంకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయన్నారు. పదోన్నతులు కేవలం హోదా మార్పు మాత్రమే కాదని, విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. పదోన్నతి పొందిన సిబ్బంది తమ జీవనశైలిని మెరుగుపరుచుకుని ప్రజలకు మరింత చేరువగా ఉండి నిజాయితీతో సేవలు అందించాలని సూచించారు. ఈ మధ్య సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని అరికట్టేవిధంగా ప్రజలను జాగృతం చేయాల్సిన బాధ్యత పోలీసు సిబ్బందిపై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# యువకులకు ఉద్యోగాలు కల్పించడమే టాస్క్ లక్ష్యం





**-టాస్క్ సి.ఇ.ఓ. శ్రీకాంత్ సిన్హా, సీ.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక (ప్రతినిధి) జనవరి 24

తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు దాదాపు 200 మంది ఈడబ్ల్యూఎస్ కేటగిరి విద్యార్థులకు టెక్నికల్ మరియు సాఫ్ట్ స్కిల్ విభాగాలలో శిక్షణ తరగతులు నిర్వహణ తర్వాత ప్రముఖ యు.బి.యస్ కంపెనీ వారు నిర్వహించిన ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా నైపుణ్యం కల్గిన 41 మంది విద్యార్థులు ఆరు లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగ అవకాశం కల్పించినట్లు,టాస్క్ కార్యాలయంలో సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా, సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాల అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులు తదితరులు ఉన్నారు.

# పచ్చిపాల మహేశ్వరి సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్టిక్ టి20 టోర్నమెంట్ కు ఎంపిక






**-కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ అబూ బకర్ సిద్ధిక్**

కోదాడ: జనవరి 24(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సిఏ) ఆధ్వర్యంలో నిర్వహించే సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్టిక్ టి20 టోర్నమెంట్, 2026 కు కోదాడ క్రికెట్ అకాడమీ మహిళా క్రికెటర్ పచ్చిపాల మహేశ్వరి ఎంపికైన విషయం హర్షణీయం. నల్గొండ వేదికగా మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఇంట్రా నల్గొండ జిల్లా టి 20 లీగ్ ఫైనల్ మ్యాచ్ లో పచ్చిపాల మహేశ్వరి 36 పరుగులు (నాటౌట్) సాధించి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఆమె అద్భుత ఆటతీరుకు గుర్తింపుగా బెస్ట్ బ్యాటర్ అవార్డు కూడా అందుకున్నారు.ఈ ప్రతిభకు గుర్తింపుగా పచ్చిపాల మహేశ్వరిని జనవరి 27 నుండి ఫిబ్రవరి 1 వరకు వరంగల్ వేదికగా జరగనున్న సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్టిక్ టి20 టోర్నమెంట్, 2026 లో పాల్గొనే ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ మహిళల జట్టుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ అబూ బకర్ సిద్ధిఖ్ ను, అలాగే క్రీడాకారిణి పచ్చిపాల మహేశ్వరిని కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, మండల విద్యాశాఖ అధికారి మొహమ్మద్ సలీం షరీఫ్, కోదాడ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు దర్గయ్య, బడుగుల సైదులు, నాయిని నాగేశ్వరరావు, చంద శ్రీను జబ్బార్, శ్రీకాంత్, తుమ్మల సురేష్, చక్కెర రవీందర్ రెడ్డి , బాలరాజు, మాదాసు సురేష్, తదితరులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

# సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు దీనాస్థితిలో

సంగారెడ్డి జనవరి 24 తెలంగాణ పత్రిక.....





సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని అతిపెద్ద చెరువు అయినా మహబూబ్ సాగర్ చెరువులోకి మురుగునీటిని మళ్లిస్తున్నారని, దీంతో చెరువు కలుషితమై దుర్వాసన వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సాయంత్రం వాకింగ్కు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెరువు నీటిని శుద్ధి చేయాలని మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ, అధికారులు స్పందించాలని కోరుతున్నారు. చెరువు కట్ట బాగానే ఉంది గాని చెరువులో ఉన్నటువంటి మురికి నీరు గుర్రపు డెక్క ఇలాంటి పనికిమాలిన చెత్తాచెదారాన్ని చెరువులో నుంచి శుభ్రం చేయాలని వారు కోరారు. ఇలాంటి అప్పుడు గవర్నమెంట్ కూడా పట్టించుకుని మున్సిపల్ అధికారులు గుర్రపు డెక్కన్ కానీ తీసివేస్తే చెరువు ఒక రకమైన పద్ధతికి వస్తుందని తెలిపారు. ప్రతి విషయంలోనూ మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోతే ఏమిటని వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు స్థానిక సోదరులందరూ గబ్బు వాసనకు భరించలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. సంగారెడ్డి మురుక్కు నీరు అంతా అదే చెరువులోకి వస్తుంది కాబట్టి మురికి వాసన కంపల్సరీ వస్తుందని అధికారులు వెల్లడించారు. ఇప్పుడు ఉన్నటువంటి చెరువు అయోమయంలో ఏం చేయాలో తోచక మున్సిపల్ అధికారులు ఆరోపిస్తూ అధికారులు స్పందించలేని పరిస్థితిలో ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

**-రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

తొర్రూరు, పల్లె వాణి :






రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తొర్రూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రభుత్వ చీఫ్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ లతో కలిసి మాట్లాడుతూ గత ప్రభుత్వ పదేళ్ల అహంకారాన్ని పది రోజుల్లో దించిన ఘనత పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి, ప్రజలదన్నారు. ప్రజా ప్రభుత్వానికి మరింత బలం పెరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లే...పార్టీలో కూడా ఉంటాయని, వాటిని సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలన్నారు. సర్పంచ్ నుంచి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగామని, మీరు కూడా ఈ స్థాయి నుంచి ఏ స్థాయి కైనా వెళ్ళవచ్చు అన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ హయాంలో అప్పుల రాష్ట్రంగా మార్చారు. నెలనెలకు అప్పులు కట్టడమే సరిపోతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నారని,గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకు కూడా అపాయింట్మెంట్ దొరకకపోయేదని, ఇప్పుడు సామాన్యులకు కూడా సీఎం అప్పాయింట్మెంట్ దొరుకుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి కృషి చేస్తామని అన్నారు.మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలన్నారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో మినీ స్టేడియం మంజూరు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి వినతిపత్రం అందించారు. దీంతో మంత్రి స్పందించి మినీ స్టేడియం మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించారు. మంత్రి స్పందించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# దోమకొండలో రేపు మన సంస్కృతి మేళ

**-చదరంగం పోటీ లు**

**-దోమకొండ ట్రస్ట్ మేనేజర్ బాబ్జి**

కామారెడ్డి, జనవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మన సంస్కృతి మేళాలో కామారెడ్డి జిల్లాదోమకొండ మండలం పరిసర మండలాల రైతులకు అత్యంత అవసరమైన కార్యక్రమం. ఉచిత భూసార పరీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహించే దోమకొండ కోట నందు గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే మన సంస్కృతి మేళా రైతులకు అనుకూలమైన రైతులకు ఏదో రకంగా ఉపయోగపడే వ్యవసాయ పద్ధతులు ఆధునిక పద్ధతుల గురించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి ప్రదర్శించి వాటి గురించి వివరిస్తా రూ.అదే మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దోమకొండ ఫోర్ట్ ట్రస్ట్ లైఫ్ ఎన్ జీవో సంయుక్తంగా రైతులకు ఎంతో అవసరమైన భూసార పరీక్షలు కంపెనీ వారి ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ భూసార పరిక్షల వల్ల రైతులు పండించే భూమి యొక్క నాణ్యత, భూసార స్థితి, ఏ ఖనిజ లవణాలు తక్కువగా ఉన్నాయో, ఆ భూమికి అనుకూలమైన పంటలు ఏవో వంటి పూర్తి వివరాలను ఏ విధమైన ఖర్చు లేకుండా వివరంగా తెలియ చేయ బడతాయి. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, ఈ జనవరి 26వ తేదీన నిర్వహించబడే రైతు మేళాను సందర్శించి మీకు అవసరమైన ఉచిత భూసార పరీక్షలను చేయించుకోవచ్చు. భూసార పరీక్షకు మీరు చేయవలసిన పనులు మట్టి నమూనా సేకరణ పొలంలో 2-3 చోట్ల నుండి 6-8 అంగుళాల లోతు నుండి మట్టి నమూనాలను సేకరించండి. నమూనాలను ఒక ప్లాస్టిక్ బకెట్లో వేసి కలపాలి. నమూనా తయారీ: మట్టి నమూనాను ఎండలో ఆరబెట్టండి. పెద్ద రాళ్లు, గడ్డి తీసివేయండి. మట్టిని చిన్న ముక్కలుగా చేసి, ఒక ప్లాస్టిక్ బ్యాగ్?లో ప్యాక్ చేయండి. ఉదయం 9 గంటలకు మీ మట్టి నమూనాను తీసుకొని వచ్చి, దోమకొండ కోట నందు భూ సార పరీక్షలు చేయించుకొని ఫలితాలను వెంటనే తీసుకొని వెళ్ళండి. అదేవిధంగా చదరంగం పోటీలలో ఆసక్తి గల క్రీడాకారులు చెస్ పోటీలలో పాల్గొనవచ్చునని ఆయన సూచించారు ఈ కార్యక్రమాలలో గ్రామంలోని పెద్దలు విద్యార్థులు మహిళలు చిన్నలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# హిమ్మత్ నగర్ లో ఘనంగా సాగిన ముగ్గుల పోటీలు



వీణవంక ప్రతినిధి,జనవరి 22( తెలంగాణ పత్రిక).

ఎంపియుపిఎస్ హిమ్మత్ నగర్ పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్, వార్డు సభ్యులు సిలివేరు స్వప్న, బొబ్బల నవ్య, దాసరి రమేష్, మ్యాక వెంకన్న, మ్యాక శ్రీనివాస్ మాజీ ప్రజాప్రతినిధులు రాజవీరు,గెల్లు రమేష్,కర్నాకంటి భాస్కర్ గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీలో విజేతలను ఎంపిక చేయడానికి జడ్పీహెచ్ఎస్ పోతిరెడ్డిపల్లిప్రధానోపాధ్యాయులు ఆర్.నివేదిత, డి. తిరుమల జడ్జిలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం,వేణు, రవళి,రజిత అంగన్వాడీ టీచర్లు లావణ్య, స్వరూప,ఆయమ్మలు రాధమ్మ సమ్మక్క విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,జనవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డులను సందర్శించి అక్కడి సౌకర్యాలు, రోగులకు అందుతున్న వైద్య సేవల పై వివరాలు ఆరా తీసి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం, భోజనం, ఇతర సౌకర్యాల పై అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీ లో ఆర్డీవోవీణ, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపల్ ఎన్నికల బరిలో గంజి దుర్గ వెంకటేశం

## -నిరంతరం ప్రజాసేవలో గంజి వెంకటేశం

చండూరు తెలంగాణ పత్రిక జనవరి 24



చండూరు మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన గంజి దుర్గ వెంకటేశం రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రజాసేవ చేస్తూ యువతకు, పట్టణ ప్రజలకు సహా సహకారాలు అందిస్తూ, పలు సమస్యలపై స్పందిస్తూ పరిష్కార మార్గం చూపుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నాడు, 2006 సంవత్సరం లో వార్డ్ నెంబర్ గా పోటీ చేసి విజయం సాధించడం జరిగింది, వార్డు సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి,ఆనాటి నుండి నిత్యం ప్రజలలో మమేకమై,చిన్న,పెద్ద అని తేడా లేకుండా,పిలుపుమేరకు కుల మతాలకు అతీతంగా పనిచేస్తూ, అన్నా అంటే నేనున్నాను అనే స్వభావం గల వ్యక్తి, ఎలాంటి పదవి ఉన్నా లేకపోయినా కానీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ యువత నిరంతరం వెంకటేశం వెంట ఉంటూ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని యువత అత్యధికంగా కోరుకుంటున్నారు,మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ గా పోటీ చేసి ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో ముందుకు సాగుతున్న వెంకటేశం.

# చౌదెర్‌గూడ గ్రామంలో కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 24 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా చౌదర్‌గూడ గ్రామంలో కుటుంబ సమస్యలకు పరిష్కారంగా ఏర్పాటు చేసిన కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ లక్ష్మీ లింగం మరియు ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా డా. శిరీషా దీప్తి మరియు గాయత్రి పాల్గొని కుటుంబ జీవితంలో ఎదురయ్యే సమస్యలు, దాంపత్య సంబంధాలు, పిల్లల సంరక్షణ, మానసిక ఒత్తిడులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కుటుంబ కౌన్సెలింగ్ అవసరం, దాని ద్వారా కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా మహిళలు, పిల్లలు మరియు కుటుంబ సభ్యులు తమ సమస్యలను నేరుగా నిపుణులతో చర్చించి పరిష్కారం పొందవచ్చని వారు తెలిపారు. ఈ కేంద్రం గ్రామ ప్రజలకు మానసిక స్థైర్యాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువత, పిల్లలు మరియు పలువురు గ్రామ పెద్దలు పాల్గొని కౌన్సెలింగ్ కేంద్రంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామంలో ఈ తరహా కేంద్రం ఏర్పాటు కావడం హర్షణీయమని గ్రామస్తులు అభినందించారు.

# ఇంటర్నేషనల్ రోలర్ హైదరాబాద్ స్కాటింగ్ ఛాంపియన్షిప్ లో ఇండియాకు మూడు స్వర్ణాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 24 తెలంగాణ పత్రిక

రోళ్లర్ హ్యాండబాల్ స్కాటింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నేపాల్ లో జనవరి 23, 24 తేదీ లో జరిగినటువంటి 1st ఇంటర్నేషనల్




రోల్లర్ హ్యాండబాల్ స్కాటింగ్ ఛాంపియన్షిప్ లో వివిధ దేశాల నుండి వచ్చినటువంటి అండర్ 9, అండర్ 12, అండర్ 14, అండర్ 17, విభాగంలో పోటీలు నిర్వహించడం జరిగింది ఈ ఛాంపియన్షిప్ దక్షిణాసియా ఫెడరేషన్ ఆఫ్ స్పోర్ట్స్ ఫర్ ఆల్, రోలర్ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు భారత్ నుండి నాలుగు విభాగంలో నాలుగు జట్లు పాల్గొని మూడు స్వర్ణ పతకాలు సాధించాయి. ఈ పోటీలలో ఇండియన్ సెక్రెటరీ టీ. కె. తొంబురే ఇండియన్ టీం కోచ్ ముక్తార్ సయ్యద్ అజార్ అలీ సయ్యద్ నయాబ్ టీం మేనేజర్ దుర్గా పాల్గొనడం జరిగింది టీమ్ ఇండియా అండర్ 14 విభాగంలో సయ్యద్ మూర్తిజ జటావత్ మకత్ లాల్ పూస సాయినాథ్ కుడుముల నిహాంత్ రెడ్డి అరవ్ దూత్ కెప్టెన్ కే ప్రయుక్త శర్మ తాండూర్ వైభవ్ సూర్య సాయిరాం విశ్వక్ తేజ్ తదితరులు పాల్గొన్నారు

# వాటర్ వర్క్ అధికారులతో విస్తృతంగా పర్యటించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 24 తెలంగాణ పత్రిక





చిల్కానగర్ బొద్రాయి, శివాలయం వెనుకాల వీధిలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో వాటర్ వర్క్స్ అధికారులతో విస్తృతంగా పర్యటించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ బొద్రాయి శివాలయం వెనకాల వీధులలో మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజ్ పైప్ లైన్ ఓవర్ ఫ్లో సమస్యతో ఇబ్బంది పడుతున్నా బస్తీ వాసులు కార్పొరేటర్ బనాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు సమస్య విన్నవించుకోవడం జరిగింది వెంటనే నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు డీజీఎం రజనీకాంత్ మేనేజర్ సత్యనారాయణ వారి సిబ్బందితో కలిసి బాగా దెబ్బ తిన్న డ్రైనేజ్ పైప్ లైన్ లను పర్యవేక్షించడం జరిగింది. వెంటనే వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులకు నూతన పైప్ లైన్లకు ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా కోరడం జరిగింది అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బస్తీ వాసులతో మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో వెంటనే నూతన డ్రైనేజీ పైప్లైన్ లకు సాంక్షన్ ను తెప్పించి కొత్త లైన్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందిఅదేవిధంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వెనకాల వీధిలో డ్రైనేజ్ సెల్లార్ లోకి ఇంకుతున్నాయని బస్తీ పుర ప్రముఖులు రైల్వే అంజయ్య మొట్ట రమేష్ చెప్పిన వెంటనే పాత డ్రైనేజ్ పైప్ లైన్ ను తొలగించి కొత్త పైపులైను ఏర్పాటు చేయడం జరిగింది చెప్పిన వెంటనే స్పందించిన కార్పొరేటర్ కి వాటర్ వర్క్స్ అధికారులకు భక్తివాసులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి అశోక్ చారి సుందర రవీందర్ గౌడ్ షఫీ హనీఫ్ బాలేందర్ వాటర్ వర్క్స్ సిబ్బంది శేఖర్ ఉపేందర్ రైల్వే అంజయ్య బస్తి వాసులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### అయిజ మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్ నందు

# మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)24/01/26




బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రోగ్రామ్ లో భాగంగా బాల్య వివాహాల నిర్మూల పైన సర్వీస్ ప్రొవైడర్స్ పురోహితులు, ఖాజీలు పాస్టర్స్, ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్, టెంట్హౌస్ మరియు ప్రింటింగ్ ప్రెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల తహసీల్దార్ జ్యోతి మరియు జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ హాజరైన మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్ కు అడ్డంకులు అని తెలిపారు, కావున బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించ వద్దని అన్నారు, ముఖ్యంగా పెళ్ళిల ఏర్పాటులో ముందుగా తెలిసేదే మీకు అని, మీరు పెళ్లి ఏర్పాట్లు చేసేముందు పిల్లల వయస్సు ముందే ధ్రువీకరించుకోవాలని సూచించారు, లేని పక్షంలో అట్టి బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిగా శిక్షార్హులు అవ్వతారని హెచ్చరించారు, చైల్డ్ మ్యారేజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు మనమే కాలరాసినట్టు అవుతుందని తెలియజేయడం జరిగింది. పిల్లలందరూ కూడా బడిలో ఉండాలని పెద్దలందరికీ కూడా పనిలో ఉండాలని తెలియజేయడం జరిగింది, నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని అందరూ కూడా అమలు చేయాలని, మరియు పిల్లలందరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు తెలియజేయడం జరిగింది, బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒక లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఇవి రెండు కూడా ఉంటాయని చెప్పడం జరిగింది. బాల్య వివాహానికి సహకరించిన వారి పైన కూడా కేసు అవుతుందని తెలియజేయడం జరిగింది, పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న 100,1098 కు కాల్ చేసి చెప్పండి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా బాలల సంరక్షణ అదికారి నరసింహ, మండల ఇంచార్జ్ బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, ఎంఈఓ రాముడు, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ శివలీల, చైల్డ్ లైన్ సూపర్వైజర్ దస్తగిరి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఖ

# నేడే చలో కోకపేట

# రాష్ట్ర జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం

-రాయికోడ్ మండలం. రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు. కర్చల్ దాదువై ˇవన్ కుమార్.

రాయికోడ్ మండలం, తెలంగాణ దినపత్రిక ప్రతినిధి, జనవరి 24 :లిన్యూస్



గత తెలంగాణ బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కోకపేట, హైద్రాబాద్ లో వీరశైవ లింగాయత్ సమాజానికి కేటాయించిన ఒక ఎకరా భూమిలో, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం, తెలంగాణ రాష్ట్రం నూతన రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం, డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మరియు లింగాయత్ సామాజిక వర్గం నుంచి గెలిచిన సర్పంచులకు మరియు ఇతరులకు సన్మాన కార్యక్రమం కలదు. కావున రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం, సంగారెడ్డి జిల్లా కార్యవర్గానికి వినమ్ర పూర్వకంగా అభ్యర్థిస్తు ఆదేశిస్తున్నది అని రాయికోడ్ మండలం వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు. కర్చల్ దాదువై పవన్ కుమార్ తెలిపారు. జిల్లా, నియోజక వర్గం, పట్టణ, మండల మరియు గ్రామ కమిటీల వారిగా బృహతరమైన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. సంగారెడ్డి జిల్లా, హెడ్ క్వార్టర్స్ నుండి ఎంత మంది సర్పంచ్/ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులుగా గెలిచిన వారు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. 25-01-2026 తేదిన ఆదివారం జరగబోయే మనకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కార్యక్రమం జరుగుతుంది కాబట్టి, ఎక్కువ స్థాయిలో వచ్చి మన ఐక్యతను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తేనే మన భవన నిర్మాణం తొందరగా పూర్తి అవుతుందని అన్నారు. సంఘాలు, సమాజాలకు అతీతంగా అందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరుతున్నాం అని తెలిపారు.

# అడవుల్లో జంతు గణన మూడు రోజుల పాటు సేకరించిన వివరాలను ఆన్లైన్ లో పొందు పరుస్తాము

-ఎఫ్.ఆర్.ఓ విద్యా సాగర్

నార్సింగి జనవరి 24 తెలంగాణ పత్రిక





మెదక్ జిల్లా నార్సింగి మండలంలో వల్లూరు అటవీ ప్రాంతంలో ప్రతీ నాలుగు సంవత్సరాలకు ఒక సారి జరిగే వణ్య ప్రాణుల గణన నిర్వహించడానికి అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ (ఏ.ఐ.టి.ఈ 2026) గణన ఎఫ్.ఆర్.ఓ విద్యాసాగర్ డి.ఆర్.డి.ఓ శ్రీధర్ సైంటిస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఎఫ్.ఆర్.ఓ విద్యా సాగర్ కార్యక్రమ వివరాలను తెలుపుతూ మూడు రోజుల వరకు మాంసాహార జంతువులు పులులు,చిరుత పులులు,ఖడ్గ మృగాలు,ఎలుగు బంట్లు వంటి వాటిని లెక్కిస్తామని అటవీ శాఖ అధికారులు రోజూ ఉదయం ఆరు గంటలకు వణ్య ప్రాణుల గణన ను మొదలు పెడతామని తెలిపారు.అటవీ ప్రాంతంలో రోజుకు ఐదు కిలోమీటర్ల చొప్పున తిరిగి ఆయా జంతువుల పాద ముద్రలు మల విసర్జన వ్యర్థాలు చెట్ల మీద ఉన్న గోర్ల గుర్తులు వంటి వాటి ద్వారా ఆయా జంతువులను గుర్తిస్తామని వివరించారు.మూడు రోజుల పాటు సేకరించిన వివరాలను ఆన్లైన్ లో పొందు పరుస్తామని అన్నారు.మాంసాహార జంతువుల గణాంకం అనంతరం మూడు రోజుల పాటు అటవీ సిబ్బంది రోజుకు రెండు కిలోమీటర్ల చొప్పున అటవీ ప్రాంతంలో తిరుగుతూ కంజు అడవి పందులు కొండ గొర్రె దుప్పులు వంటి శాకాహార జంతువులను లెక్కిస్తారని అన్నారు. తొలుత 400 మీటర్లు తరువాత 800 మీటర్లు 1200 మీటర్లు 1600 మీటర్లు, 2 వేల మీటర్లు మార్కింగ్ చేసుకొని ప్రత్యక్షంగా లేదా ఆనవాళ్ల ద్వారా గుర్తించిన శాకాహార జంతువుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తారని అన్నారు.నాలుగేళ్ల క్రితం నిర్వహించిన సర్వే వివరాలతో సరి పోల్చు కొని ఏ జంతువుల సంఖ్య తగ్గాయి పెరిగాయి అన్న వివరాలు కూడా పొందు పరుస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వల్లూరు ఎఫ్.ఎస్.ఓ రామ్ లీలా, చత్రపతి శివాజీ కాలేజ్ వాలంటీర్లులు పాల్గొన్నారు.

# రాజకీయ గురువును గౌరవించడం గర్వంగా ఉంది - నర్రగిరి

రాజేంద్రనగర్ ప్రతినిధి. జనవరి 24. తెలంగాణ పత్రిక

సీపీఐ పార్టీ పట్ల నిబద్ధత, నాయకుల పట్ల గౌరవానికి ప్రతీకగా నిలిచేలా సీపీఐ మండల కార్యదర్శి నర్రగిరి తన రాజకీయ గురువు, సీపీఐ సీనియర్ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఆఫ్సార్?ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో పాదాభివందనం చేసి గౌరవం చాటారు. శంషాబాద్ మండలంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ.. తన రాజకీయ జీవితానికి మార్గదర్శకుడిగా నిలిచిన సయ్యద్ ఆఫ్సార్?ను ఆయన స్వగృహంలో కలిసి సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం పోరాడే తత్వాన్ని తనలో నాటిన రాజకీయ గురువు ఆఫ్సార్ సూచనలు, సలహాలతో భవిష్యత్తులో పార్టీకి మరింత అంకితభావంతో పని చేస్తానని ఆయనకు మాట ఇచ్చానన్నారు. శంషాబాద్





మండలంలోని చారినగర్ భూ పోరాటాన్ని విజయవంతంగా నిర్వహించి పేదలకు పట్టాలు ఇప్పించడంలో సయ్యద్ ఆఫ్సార్ పాత్ర చారిత్రాత్మకమని నర్రగిరి గుర్తు చేశారు. ఎన్నో భూ పోరాటాలకు నాయకత్వం వహించి, పేదల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించిన ఆయన అనుభవం, ఉద్యమ స్ఫూర్తి తనకు ప్రేరణగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో కూడా సయ్యద్ ఆఫ్సార్ మార్గదర్శకత్వంలో పేదలు, కార్మికుల హక్కుల సాధన కోసం భూ పోరాటాలను మరింత ఉద్ధృతంగా కొనసాగిస్తామని నర్రగిరి స్పష్టం చేశారు. సీపీఐ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళతనని తెలిపారు.

# జనసేన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుంది

**- మున్సిపల్ ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తాం నిబద్ధత కలిగిన నాయకులకు పార్టీ టికెట్ లు ఇస్తాం : మిరియాల రామకృష్ణ**

తెలంగాణ పత్రిక జనవరి 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం : జనసేన పార్టీ మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తుందనీ ఆ పార్టీ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ తెలిపారు . బైపాస్ రోడ్డు లోని కృష్ణా ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని తెలియజేసారు . జంపు జిలానీ నేతలను కాకుండా నిబద్ధత గల యువతను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు . ఒక పార్టీలో గెలిచి పదేళ్లు పదవులు



అనుభవించి మళ్ళీ మరో పార్టీలో చేరుతూ వాళ్లే కోట్లు పోసి టికెట్లు కొనుక్కుంటున్నారనీ విమర్శించారు . జరగబోయే కార్పొరేషన్ , మున్సిపల్ ఎన్నికల్లో



అధికార , ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇవ్వబోతున్నామని తెలిపారు . ఈ కార్యక్రమం లో బందారు రామకృష్ణ , బానోత్ దేవేందర్ , ఉత్తమ్ , హసీనా తదితరులు పాల్గొన్నారు .

# నీ ఇంటి స్థలం కోసమే నా పోరాటం

**-టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి**
**-ఇండ్ల జాగాల ఉద్యమం లో సంఘాలన్నీ కలిసి రావాలి**
**-గణతంత్ర వేడుక దినోత్సవ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు**

తెలంగాణ పత్రిక జనవరి 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జర్నలిస్టుల ఇంటి జాగాల





విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టిడబ్ల్యూజేఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియామకం చేపట్టారు. అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనవరి 26 ఉదయం 7:45 గంటలకు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్?తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

## కథలాపూర్ మండలంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవుల్లో వన్యప్రాణుల గణన

కథలాపూర్ తెలంగాణ పత్రిక జనవరి 24



కథలాపూర్ మండల తుర్తి గ్రామంలో చుట్టుపక్కల ఉన్న అడవులలో. ఆల్ ఇండియా అటవీశాఖ ఆధ్వర్యంలో బీట్ పరిధిలో అటవీ జంతువుల గణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అటవీ శాఖ అధికారి. ఫెరోజ్. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు. నాలుగేండ్లకు ఒకసారినిర్వహించే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్. 2026 లోభాగంగా అటవీశాఖ అధికారులు ఈ బృహంతర కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 20న ప్రారంభమైన కార్యక్రమం ఈనెల 25వ తారీకు వరకు కొనసాగుతుందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ బీట్ ఆఫీసర్స్ తెలిపారు వన్యప్రాణుల గణనను అత్యంత పారదర్శకంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించినట్లు తెలిపారు ప్రతిరోజు ఉదయం. 6 గంటల నుండి సాయంత్రం వేళలో అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారని పేర్కొన్నారు రెండు కిలోమీటర్లు మేరా లైన్ సర్వే చేస్తూ సమాచారాన్ని సేకరిస్తున్నామని జంతువుల ఉనికిని గుర్తించేందుకు ఐదు కిలోమీటర్ల మేర ఈ సర్వే చేస్తున్నమని జంతువుల పాదముద్రాలు విసర్జికలు శారీరక వెంట్రుకలు చెట్లపై గోర్ల గీతలు. నేలపై పోరాడిన గుర్తులను సేకరిస్తున్నామని చెప్పారు ఇలా సేకరించిన వివరాలను జియో ట్రైపింగ్ చేసి తక్షణమే ఖిఎం స్టైప్స్ ఏకలాజికల్ మొబైల్ యాప్ లో నమోదు చేసినట్లు తెలిపారు ఈ గణన సర్వే కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు. మరియు వాచర్స్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రతిభ గుర్తింపుకు క్విజ్ పోటీలు : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

నడిగూడెం జనవరి 24 (తెలంగాణ పత్రిక)



విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలను గుర్తించేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఇష్టంతో చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కాసాని గోపినాథ్, నిర్వాకులు బీరవల్లి తరుణ్ రెడ్డి, మండవ అనిల్, కొల్లిపాక ప్రేమ్ కుమార్, శ్రీరాముల నవీన్, శ్రీరాముల పవన్, చింతల నరేష్, గురుకుల, కస్తూరిబా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు. పాల్గొన్నారు.

## ఆర్ ఎక్స్లర్ట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

ఇల్లంతకుంట జనవరి 24 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో ఆర్ ఎక్స్లర్ట్ ఆసుపత్రి సహకారంతో శనివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో రక్తపోటు, మధుమేహ పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి నిపుణ వైద్యుల సలహాలు అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ళ విజయ్, ఉపసర్పంచ్ వంశీ, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ప్రసాద్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, వార్డు సభ్యులు నరేందర్, నాగరాజు, గ్రామ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న నూతన గ్రామ సర్పంచ్ లు





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)24/01/26

గ్రామాలను అభివృద్ధి పరచుకొనుటకై శిక్షణ – మెలకువలు పరిపాలనకు సుగమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండల కేంద్రంలోని బీచుపల్లి బెటాలియన్ లో స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు మొదటి విడతలో భాగంగా మల్దకల్,గట్టు,ధరూర్,కేటీ దొడ్డి, గద్వాల,ఉండవెల్లి,వడ్డేపల్లి మండలాల సర్పంచ్ లకు ఐదు రోజులపాటు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.శిక్షణ పూర్తి చేసుకున్న సర్పంచులకు ట్రైనింగ్ అధికారులు సర్టిఫికెట్ల ను అందజేశారు.అనంతరం శిక్షణలో పాల్గొన్న గ్రామ సర్పంచులు సామాజిక తెలంగాణ దినపత్రిక ప్రతినిధి ఎస్.తిరుమలేష్ తో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ సర్పంచులకు పరిపాలనలో భాగంగా గ్రామాలను అభివృద్ధి పరచుకొనుటకై, మెలకువలను తెలుసుకునేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపిఓ లు,శిక్షణ అధికారులు,సర్పంచ్ లు బిజ్వారం వై.శైలజ రెడ్డి,ఎల్కూర్ వినోద్,మద్దెల బండ తిమ్మప్ప,పెద్దపల్లి శిరీష రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చౌదరిగుడలో ఉచిత కంటి చికిత్స శిబిరం



రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 24 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో మెగా ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని శనివారం నాడు గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం ప్రారంభించారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారు కంప్యూటర్ ద్వారా కంటి జబ్బుల పరీక్షలు నిర్వహించి గ్రామస్తులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. తగిన ఆరోగ్య సూచనలను సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్-XII లో భాగముగా

### కల్వర్టు నిర్మాణ పనులు చేస్తున్న మైనర్ బాలిక విముక్తి

కోదాడ : జనవరి 24 (తెలంగాణ పత్రిక)

లీగల్ వాలంటీర్ శోభారాణి కోదాడ ఆధ్వర్యములో షీ టీమ్ ఎస్సై వి.మల్లేశం కోదాడ మరియు సిబ్బంది ఆపరేషన్ స్మైల్-XII లో భాగముగా రామాపురం క్రాస్ రోడ్డు వద్ద వెంకట నర్సింహా లారీ మెకానికల్ వర్క్ ఓనర్ అయిన చన్నం శెట్టి సాయి కృష్ణ భాస్కర్ రావు నల్లబండగూడెం గ్రామం ఇద్దరు మైనర్ బాలుర మరియు బాలికలతో షాప్ లో పనులు చేపిస్తుండగా ఇద్దరు మైనర్ బాలుర విడిపించి కౌన్సిలింగ్ జరిపి తగు చర్య గురుంచి పోలీసు స్టేషన్ నందు దరఖాస్తు చేయగా కోదాడ రూరల్ ఎస్సై సిహెచ్. గోపాల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మైనర్ లతో పని చేయడము నేరము అని ఒకవేళ ఎవరైనా అట్టి చర్యలకు పాల్పడితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటనలో తెలిపారు.